VISALAANDHRA VIJAYAWADA PHONS

70|434

వెల 7 నయాపైసలు రిజిష్టరు నెం. 230 A

విశాలాంధ్ర పత్రిక

చందా వివరాలు

	విజయవాడలో	పోస్టుద్వారా
సంవత్సరం	28.00	30.00
ఆరు మాసాలు	14.00	15.00
మూడు మాసాలు	7.00	7.75
ఒక మాసం	2.40	2.60

విశాలాంధ్ర

విజయవాడ | 17-6-1963 • సోమవారం | సంపుటి 13 సంచిక 82

కంచి
ధర్మవరం
బెంగుళూరు
బెనారస్
పట్టుచీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్సు గవర్నరుపేట విజయవాడ-2

కమ్యూనిస్టుపార్టీపై వట్టి అభాండాలువేసి ప్రయోజనం లేదు

దేశరక్షణకూ, అధికోత్పత్తికీ అడ్డుపడినట్లు రుజువుచేయమని ప్రభుత్వానికి డాంగే సవాలు

రాష్ట్రంలో చక్కెరకు కటకట : అనేకచోట్ల బ్లాక్ మార్కెట్

నాగర్ కర్నూల్, జూన్ 16

మహబూబ్ నగరుజిల్లా నాగర్ కర్నూలు తాలూకాలో కిలోగ్రాం చక్కెర రు 2-50 ల చొప్పున అమ్ముడుతున్నది.

గ్రామాలలో పంచాయతీ అధ్యక్షుల హామీపై ప్రాప్తే డీలర్లు యివ్వాలి. కాని అధ్యక్షులు, డీలర్లు కలిసి సంచులకొద్దీ [illegible] అరవై రూపాయల చొప్పున బ్లాకులో అమ్ముకుని పోవుచున్నారు. హోటళ్ళ వారికి చాలా యిబ్బంది కలిగింది. కొన్ని హోటళ్ళల్లో టీ దొరకడం లేదు. మొత్తంమీద ప్రభుత్వం చేసిన యీ కంట్రోలువల్ల బ్లాకు మార్కెటు దార్లు మాత్రం విపరీత లాభాలు గడిస్తున్నారు.

తెనాలిలో

తెనాలి పట్టణంలో పంచదార బ్లాక్ మార్కెటులో తప్ప దొరకడం లేదనీ, దానిని బయటకు తెచ్చి అమ్మించేటందుకు చర్యలు తీసుకోవలసిందని జిల్లా కలెక్టరుకు తెనాలి టౌన్ పేట నుంచి శ్రీ పం. కృష్ణమూర్తి వ్రాశారు.

శ్రీకాకుళంలో

పంచదారఅమ్మకానికై జిల్లామార్కెటింగ్ సొసైటీ చేసిన ఏర్పాట్లు ఏమీ అనుకూలంగా లేవని జిల్లా కలెక్టరుకు శ్రీకాకుళం నుంచి డా. దిగుమర్తి సుబ్బారావుగారు పట్టణంలో తెలియ పరచారు. మార్కెటింగ్ సొసైటీవద్ద అమ్మకానికి 3000 బస్తాల పంచదార వున్నా, పట్టణంలో 9 దుకాణాలద్వారా అమ్మకం ఏర్పాటు చేయడమూ ఆ దుకాణాలు కూడా స్వల్పకాలమే తెరిచి వుంచడమూ వలన వారు చాల బాధపడవలసివస్తూంది అన్నారు. దుకాణాల సంఖ్య బాగా ఎక్కువచేయడం, వానిని ఎనిమిది గంటలు తెరచివుంచడం, ముందుగానే వేరువేరు తూకాల పొట్లాలు సిద్ధంచేయించడముద్వారా ఈ ఒత్తిడిని తగ్గించవచ్చునని వారి సూచన

గూడూరులో చక్కెర పంపిణీ అవకతవకలు

గూడూరు, జూన్ 16

నెల్లూరుజిల్లా గూడూరు మైకా మజ్దూరు సంఘ కార్యదర్శి శ్రీ కమ్మిట వెంకటసుబ్బయ్య పంచదారపంపిణీ ప్రత్యేక పరిస్థితులభారం పడి దొంగ మార్కెటుకు ఎలా దారితీస్తోందో వివరిస్తూ ఈవిధంగా ప్రకటిస్తున్నారు.

"ప్రభుత్వము నెల్లూరుజిల్లాగూడూరు తాలూకాకు నెలకు 250 బస్తాల చక్కెరను 20 మంది డీలర్లకు కేటాయించి మార్కెట్టులో అమ్మకం చేయించుతున్నారు. ప్రథమంలో చక్కెర చిల్లర దుకాణదారులకే కాక ఇతర బియ్యం, నూనె వగైరా ప్రత్యేక వస్తువుల అమ్మకం దారులకు కూడా ఇవ్వడంతో సక్రమ పంపిణీ జరగడంలేదని సాంఘిక కార్యకర్తలు తహశీల్ దారుకు తెలియ పరచడము చేత ప్రస్తుతం కార్డులరీత్యా చక్కెర పంపిణీ చేయించుచున్నారు. ప్రభుత్వ ఉత్తర్వు మేరకు ఇంటికి నెలకు 2 కిలోల చక్కెరను ఇమ్మని ఉత్తర్వులు. చక్కెరకొరత వలన పరిమితి నిర్ణయం ప్రజలకు తెలియక పోవడం కారణంగా ఎక్కువ కొనుక్కొని నిల్వలకు పూనుకొంటున్నారు. హోల్ సేల్ డీలరుకు 100 కిలోల చక్కెర బస్తా రు 115 లకు సప్లయి కాగా డీలరుకు రు.117లకు ఇవ్వబడి, మార్కెట్టులో 119 రు. లకు బస్తా చక్కెర అమ్మబడుతూంది. అమ్మకందారులకు బస్తా 1 కి రు 2 ల ఆదాయం వుంటూంది.

చక్కెర కోటాదారులు నిర్బంధముగా రు 50 లు రక్షణనిధికి సమర్పించడము, బస్తా 1కి రు 2 ల [illegible] మానాలు చెల్లించడం అందరికీ తెలిసిన వాస్తవం కాదా? ఇక్కట్ల పరిస్థితుల్లో అమ్మకందారు చక్కెరను కొంతమేరకు నిల్వచేసి చీకటి బజారులో తప్పనిసరిగా అమ్ముకోవాలసి వస్తుంది. ఆత్యయిక పరిస్థితి పేరుతో ప్రభుత్వం అయిన దానికి కానిదానికి ప్రజల కొనుగోలు శక్తిని పిండి వేస్తూండడం. రు. 119ల చక్కెర బస్తా చీకటిబజారులో రు180 లకు పైగా అమ్ముడు పోతున్నదనటం అతిశయోక్తి కాదు! వీటన్నింటికీ ప్రభుత్వ అవకతవక విధానమే మూలంగా వుంది.

చక్కెర పంపిణీ 1962 సం॥లో వోటర్ల జాబితా ననుసరించి జరగడం మూలాన, అనేకమంది ఉద్యోగస్తులు ఇతరులు చక్కెర సంపాదనకు నోచుకోక, చీకటి బజారులో కొనుక్కొని నానా అవస్థలు పడుచున్నారు. డీలర్లు ఓటర్ల జాబితాల ప్రకారం ఇచ్చినట్లు లిస్టు వ్రాయుడు మార్కు చేసుకొని అసలు ఆసాములకు మొండిచెయ్యి చూపించుచున్నారు. కాని ప్రభుత్వం తక్షణమే తగు శ్రద్ధ వహించి కార్డులను ప్రతి కుటుంబానికి అందజేసి చక్కెర పంపిణీని సక్రమంగా జరిపించవలసినదిగా మనవి చేయుచున్నాను."

బందరులో పంచదార కరువు

బందరు, జూన్ 16

బందరులో పంచదార దొరకక ప్రజలు నానా యిబ్బందులూ పడుతున్నారు. బ్లాకుమార్కెట్టులో వీశ రు 8-00 పెట్టినా దొరకుటలేదు. సరుకు వచ్చిన రోజునే కొద్దిగా అమ్మి, సరుకు అయిపోయిందని చెప్తున్నారు. పంచదార అమ్మకం కోటా యివ్వటంలోనే అనేక అవకతవకలు జరుగుతున్నాయి. ఎప్పుడూ పంచదార అమ్మని వ్యాపారులకు లైసెన్సులు యిచ్చారు. బట్టలకొట్లు వారికి కొందరికి, అసలు కొట్టు లేని వారికి కొందరికి లైసెన్సులు ఇచ్చారు. కొందరు పంచదార తీసుకుని గాసం దాచే గోడౌనుదగ్గరే అమ్మివేసుకొని సొమ్ము చేసుకుంటున్నారు.

శ్రీ బసిరెడ్డి ప్రకటనకు ప్రభుత్వం జవాబు

హైదరాబాద్, జూన్ 15

పారిశ్రామికాభివృద్ధి సంస్థ సిఫారసు చేసిన పారిశ్రామిక సంస్థ కిచ్చిన స్కీము విషయంలో ప్రభుత్వం పక్షపాతం చూపలేదని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

ప్రభుత్వం చూపిన పక్షపాతాన్ని తాను వ్యతిరేకించినందువల్లనే తనను రాజీనామా యివ్వవలసిందిగా ప్రభుత్వం ఆదేశించిందని పారిశ్రామికాభివృద్ధిసంస్థ శ్రీ వి. బసిరెడ్డి చేసిన ఆరోపణకు ప్రభుత్వం యింకా యిలా సమాధాన మిచ్చింది:

ఆ సంస్థ డైరక్టరు చేసిన సిఫారసు ఏకగ్రీవమైనది. ఆ సిఫారసులకు భిన్నాభిప్రాయాన్ని ప్రభుత్వానికి ఎవరూ పంపలేదు.

ఈ డైరెక్టర్లకు ఏవిధమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే, అప్పుడు వారు ప్రభుత్వంవద్దకు వచ్చి వుండవలసింది.

అందువలన అధ్యక్ష పదవినుండి శ్రీ బసిరెడ్డిని తొలగించడం ప్రభుత్వ దర్యాప్తు పక్షపాతానికి ఏమీ సంబంధం లేదు.

అధ్యక్ష పదవీకాలం ఒక సంవత్సరం మాత్రమేనని నిర్ణయించారు. కాని శ్రీ బసిరెడ్డి పదవీకాలాన్ని ప్రస్తుతం 2½ సంవత్సరాలని నిర్ణయించారు. అలా కాకుండా భవిష్యత్తులో అధ్యక్షుని కాలపరిమితి సంవత్సరం మాత్రమే వుంటుంది. (వి. వి.)

ప్రొఫ్యూమో ఉదంతంపై బ్రిటన్‌లో దుమారం

సైనిక రహస్యాలను సేకరించవలసిందిగా రష్యా ఉద్యోగి తననుకోరలేదని కీలర్ ప్రకటన

లండన్, జూన్ 16

పశ్చిమ జర్మనీకి అణ్వస్త్రాలను ఎప్పుడు యివ్వేది, బ్రిటిషు మాజీ యుద్ధమంత్రి జాన్ ప్రొఫ్యూమో వద్దనుండి రాబట్టవలసిందిగా సోవియట్ రాయబార కార్యాలయంలో మాజీ నావికోద్యోగి యూజెనె ఇవనోవ్ తనను కోరలేదని బ్రిటిషు అందాలరాణి క్రిస్టైన్ కీలర్ నేడు చెప్పింది.

ప్రొఫ్యూమోవద్దనుండి అటువంటి సమాచారం రాబట్టవలసిందిగా కోరినది ఇవనోవ్ కాక మరొక మిత్రుడని ఆమె చెప్పింది.

ఆమె వయస్సు 21 సంవత్సరాలు. 'న్యూస్ ఆఫ్ ది వరల్డు' అన్న పత్రిక ఆదివారం సంచికలో ఆమె జీవిత కథ గురించి ప్రకటితమైన రెండవ వ్యాసములో ఆమె ఈ విషయాన్ని వెల్లడించింది.

అట్టి సమాచారాన్ని రాబట్టవలసిందిగా కోరిన తన స్నేహితుడెవరో కీలర్ వెల్లడి చేసిందని ఆ పత్రిక ప్రకటించింది. ఆ పత్రిక ఈ సమాచారాన్ని వెంటనే అధికారులకు అందజేసింది.

బ్రిటిషు మాజీ యుద్ధమంత్రి జాన్ ప్రొఫ్యూమో కీలర్ ప్రియుడు. సోవియట్ నావికోద్యోగి ఇవనోవ్ ఆమె మిత్రుడు.

తన ప్రియుడైన ప్రొఫ్యూమోవద్ద నుంచి సైనికరహస్యాలను రాబట్టడానికి, సోవియట్ నావికోద్యోగి ఇవనోవ్ తనను ఉపయోగించుకున్నాడనే ఆరోపణ నిజం కాదని కీలర్ మొన్ననే చెప్పింది.

ఎవరెట్టొట్టుకట్టిన ఆ అందాలరాణి దౌత్య, రాజకీయరంగాల్లో కల్పించిన సాహసకృత్యాలవలన, బ్రిటిష్ కన్సర్వేటివ్ పార్టీనాయకుడు మాక్మిలన్ కు ప్రధానమంత్రిత్వపదవి పోయే ప్రమాదం ఏర్పడింది.

ప్రభుత్వం ఉండాలా, పోవాలా అనే సమస్యపై కామన్సు సభలో ఈ వారంలో జరగనున్న చర్చకు ముందు లేవనెత్తిన ఈ ఆరోపణ ఆమె ఖండించేటప్పటికి, పెద్ద కల్లోలాన్ని సృష్టించింది.

లండన్ లో స్టీఫెన్ వార్డ్ అనే న్యాయవాది గత మార్చిలో ఈ ప్రొఫ్యూమో సమస్యపై తనకందిన సమాచారాన్ని సెక్యూరిటీ అధికారులకు అందజేశారు. ఆ సమాచారాన్ని గురించి చర్యలు తీసుకోలేదని ఫిర్యాదు చేస్తూ మాక్మిలన్ కు వ్రాసిన లేఖను నేడు ప్రకటించారు.

కీలర్ తనవంటి తానే అనుమానం సంప్రదించినను, ప్రొఫ్యూమో వద్దనుంచి రహస్యాలను సంపాదించవలసిందని ఇవనోవ్ కోరినట్లు తనతో ఆమె చెప్పిందని ఆ న్యాయవాది ఆరోపించారు. ఇవనోవ్ కోరినట్లుగా కాని

(మిగతా 8 వ పేజీలో)

బ్లాక్ మార్కెట్ నునిరాటంకంగా సాగనివ్వడం రక్షణకృషికి తోడ్పడుతుందా అని ప్రశ్న

బ్యాంకుల, విదేశ వ్యాపార జాతీయకరణ ముమ్మాటికీ అవసరమని పునరుద్ఘాటన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, జూన్ 15

దేశరక్షణకృషికి అధికోత్పత్తికి కమ్యూనిస్టుపార్టీ విఘాతం కలిగిస్తున్నదని బాధ్యతారహితంగా ఆరోపణలు చేయుటంవల్ల ప్రయోజనంలేదని. ఎక్కడ ఏ పరిశ్రమలో కమ్యూనిస్టుపార్టీ అధికోత్పత్తికి, రక్షణకృషికి ఇబ్బంది కలిగించిందో రుజువుచేయుమని నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భారత కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ శ్రీ యస్. ఎ. డాంగే ప్రభుత్వాన్ని సవాలు చేశారు.

ఆదివారం నాడు ఉచితంగా చేసే పనిని అప్రతిష్ఠ చేయుటని, రక్షణ నిధికి విరాళాలు ఇవ్వవలదని, కార్మికులకు విజ్ఞప్తి చేయడంద్వారా డాంగే రక్షణ కృషికి విఘాతం కల్గిస్తున్నారని అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య అన్నమాటను డాంగే దృష్టిలో పెట్టుకొని "తమ జీతాలలో రక్షణనిధికోసం పెడుతూవచ్చినకోతను ఇక పెట్టకర్లేదని ఎంతమంది కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు ప్రభుత్వానికి లేఖలు వ్రాసారో తెలుపవలసిందని ప్రశ్నించారు.

రక్షణనిధికి విరాళాలు చాలా దారుణంగా వసూలు చేస్తారని, చేస్తున్నారని ప్రభుత్వాన్ని విమర్శించారు. పంచదార కొరతకు వ్యతిరేకంగా ఆందోళన చేయటం కూడా రక్షణ కృషికి విఘాతం కల్గించటమేనా అని ప్రశ్నించారు.

ఆయన ఇంకా యిలా అన్నారు.

శాంతి సమయంగాను, రాజ్యాంగ బద్ధంగాను అధిక పన్నులను, పెరుగుతున్న ధరలను ఆందోళన చేస్తామన్నందుకు కొందరు మంత్రులు నాపైన చర్య తీసుకోంటామని బెదిరిస్తున్నారు. అయితే నేనడిగేది ఒకటే ఒక ప్రశ్న. "నిజంగా ప్రజలకు చాలినన్ని పంచదార నిల్వలున్నా, వర్తకులు కొంతమంది పంపిణీ సరిగా జరగనీయక కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారని బొంబాయి ఆహారశాఖా మంత్రి బహిరంగంగా ప్రకటించారు. అటువంటి బ్లాక్ మార్కెట్ దార్లను అరెస్టు చేయకుండా వదిలిపెట్టి నాలాంటి వాళ్ళను బెదిరించటంలో అర్థమేమిటి?

ప్రభుత్వం ఎ. ఐ. టి. యు. సి. పై చర్య తీసుకోవాలని ఐ. యన్. టి. యు. సి. నాయకులు తహతహలాడటం వింతగా వుంది. ఇప్పటికి ఎవరు ఎన్నిసార్లు పారిశ్రామిక శాంతి తీర్మానాన్ని ఉల్లంఘించారో ప్రభుత్వం లెక్కలే స్పష్టం చేస్తున్నాయి.

పారిశ్రామిక శాంతి తీర్మానానికి

(మిగతా 8 వ పేజీలో)

స్వర్ణకారులకు బెంగాల్ ముఖ్యమంత్రి హామీ

దీఘా, జూన్ 16

రాష్ట్రంలో స్వర్ణకారుల పునరావాసానికి కోట్లకొలది రూపాయలను ఖర్చుపెట్టడానికి కూడా ప్రభుత్వం వెనుకాడదని పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ అన్నారు.

ఘటక్ సబ్ డివిజన్ కు చెందిన స్వర్ణకారులు గనికంఠ్ వద్ద ఇచ్చిన స్మారక పత్రానికి జవాబిస్తూ, ముఖ్యమంత్రి పై విధంగా అన్నారు. జూన్ 24న కేంద్ర ఆర్థిక మంత్రి మొరార్జీ కలకత్తా వచ్చినప్పుడు స్వర్ణకారుల సమస్య ఆయనతో తాను చర్చించగలనని శ్రీ సేన్ అన్నారు.

తొలిసారిగా సోవియట్ మహిళ రోదసీయానం

వాలెంటినా టెరిష్కోవాతో వోస్టాక్-6 అంతరిక్షంలోకి ప్రయోగం

మాస్కో, జూన్ 16

సోవియట్ నేడు రోదసికోకి ఒక స్త్రీని పంపించిందని నేడిక్కడ అధికార ప్రకటన వెలువడింది. ఒక స్త్రీ రోదసీయాత్రకు పూనుకోవడం మానవ చరిత్రలో ఇదే ప్రథమం.

నేడు రోదసీ ప్రయాణం ప్రారంభించినసోవియట్ వీరవనిత పేరు వాలెంటినా టెరిష్కోవా.

ఈమె 'వోస్టాక్-6' రోదసీనౌకలో తన అంతరిక్ష యానం సాగిస్తోంది.

ఈమె రోదసీ ప్రయాణం ప్రారంభించిందన్న అధికార ప్రకటన వెలువడిన సమయంలో బైకోవ్‌స్కీ తన రోదసీనౌకలో సోవియట్ మీదుగా పయనిస్తున్న దృశ్యాన్ని కూడా సోవియట్ ప్రజలు టెలివిజన్‌లో చూశారు.

ఈ అధికార ప్రకటన స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం రెండు గంటలకు (భారత కాలమానం ప్రకారం సాయంత్రం 4-30 గంటలకు) జరిగింది.

భూమిచుట్టూ రోదసీనౌక ప్రదక్షిణాలను టెరిష్కోవా చాల బాగా పూర్తిచేస్తున్నదని 'టాస్' వార్తా సంస్థ ప్రకటించింది.

ఆమె చాల హుషారుగా ఉన్నదన్నది.

భూమిపై నున్న కంట్రోల్ కేంద్రంతో ఆమె మాట్లాడుతూన్న దృశ్యం సోవియట్ టెలివిజన్‌లో స్పష్టంగా చూశారు. ఒక సమయంలో ఆమె నవ్వుతూ కనిపించింది. ఆమె ఒక పెద్ద రోదసీ టోపీ ధరించి వుంది.

రెండు రోజుల క్రితం 'వోస్టాక్-5' లో రోదసీ యానం ప్రారంభించిన బైకోవ్‌స్కీ తన అంతరిక్షయానం సాగిస్తూనే ఉన్నారు.

ఆఫ్రికాదేశాలచే అంతర్జాతీయ కార్మికసంస్థ బహిష్కరణ

జెనీవా, జూన్ 15

అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐ. ఎల్. ఓ.) సమావేశ అధ్యక్షుడుగా ఉన్న నైజీరియా ప్రతినిధి శ్రీ జాన్సన్, అందరికీ రాజీనామా ఇచ్చారు. ఈ సంస్థలో 108 దేశాలు సభ్యులుగా ఉన్నాయి.

ఈ సంస్థ సమావేశంలో దక్షిణాఫ్రికా ప్రతినిధి హాజరౌతున్నందుకు నిరసనగా 32 ఆఫ్రికా దేశాల ప్రతినిధులు, సమావేశాన్ని బహిష్కరించినఫలితంగా ఈయన తన రాజీనామాను ఐ. ఎల్. ఓ. డైరెక్టర్ జనరల్ జేడ్ మోర్స్‌కు, రాతమూలకంగా అందజేశారు.

ఈ విషయాన్ని, జాన్సన్ తర్వాత ధ్రువపరిచారు. తమ, ఆఫ్రికా దేశాల ప్రతినిధివర్గ నాయకత్వాన్ని జేవిడ్ మోర్స్ కు కలుసుకొని కోరారని కూడా జాన్సన్ తెలిపారు.

శరావతి ప్రాజెక్టులో సిమెంటు దుర్వినియోగం

దర్యాప్తు చేయవలసిందిగా మైసూరు ప్రభుత్వం ఉత్తర్వు

బెంగుళూరు, జూన్ 15

శరావతి ప్రాజెక్టు ప్రాంతంలో సిమెంటు పెద్ద ఎత్తున దుర్వినియోగం జరుగుతున్న ఆరోపణలను గురించి మైసూరు ప్రభుత్వం విచారణ జరపవలసిందిగా ఉత్తర్వు చేసింది.

ఈ పని సి. ఐ. డి. ఉన్నత ఉద్యోగస్థులకు అప్పగించారని, వారు పరిశీలన జరిపి నివేదిక సమర్పిస్తారని ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప నేడు పత్రికా విలేకరులతో అన్నారు.

1956 ఏప్రిల్ 3వ తేదీ మొదటి [illegible] ప్రాజెక్టు ప్రారంభమైనాటి నుండి ప్రభుత్వం [illegible] ఆయన [illegible] ప్రారంభమయినప్పటినుండి ఇంతవరకు పరిపాలనరీత్యా ఈ ప్రాజెక్టు [illegible] పని యంత్రాలు, అమెరికా, ఫ్రాన్సు దేశాలనుండి రావటం మొదలైనాయి.

కోలారు గనుల మూసివేత సమస్య

కోలారు బంగారు గనులను మూసివేస్తామని కేంద్ర ఆర్థికమంత్రి అన్నమాటను గురించి విలేకరులు ప్రశ్నించగా, ఈ విషయమై కేంద్ర ప్రభుత్వానికి వ్రాశాము, నిజంగా బంగారు గనులు మూసివేస్తే పనివారికి వేరే ఉద్యోగాలు చూపవలసి వుంటుందని తెలియజేశామని ముఖ్యమంత్రి అన్నారు.

రోదసిలో బైకోవ్‌స్కీ దైనందిన జీవితం

అనుకున్న ప్రకారం సాగుతున్నదని మాస్కోలో ప్రకటన

మాస్కో, జూన్ 16

సోవియట్ రోదసీ యాత్రికుడు వాలెరీ బైకోవ్‌స్కీ తన అంతరిక్షయానంలో రెండురోజులు పూర్తిచేసి, మూడవ రోజు ప్రారంభించారు. ఆయన "పరవాగానూ హుషారుగానూ" ఉన్నారు.

ఈయన రోదసీయానం అయిదు రోజులుగాని, వారం రోజులుగాని సాగుతుందని అనుకుంటున్నారు.

అది పూర్తయే లోగానే మరొకరు కూడా. బహుశా ఒక స్త్రీ రోదసీలోకి వెళ్ళవచ్చునని ఇక్కడ గట్టిగా అనుకుంటున్నారు.

ఇప్పటికి ఆయన 38 సార్లకు పైగా భూప్రదక్షిణలు పూర్తిచేశారు.

బైకోవ్‌స్కీ నిర్ణీత వేళల్లో మధ్యాహ్న భోజనము, రాత్రి భోజనము, ఉదయం అల్పాహారము తీసుకున్నారని 'టాస్' వార్తాసంస్థ ప్రకటించింది.

ఆయన వయస్సు 28 సంవత్సరాలు. ఒక రైల్వే కార్మికుని కొడుకు.

రోదసీ యానంలో ఆయన ఇంతవరకు హుషారుగా ఉన్నారని, ఆయనకు ఆకలికూడా బాగా ఉన్నదని, 'టాస్' తెలిపింది. విజ్ఞాన శాస్త్రానికి, రోదసీయానానికి, సంబంధించి ముందుగానే నిర్ణయించిన కార్యక్రమాన్ని ఆయన జయప్రదంగా నిర్వహించారనికూడా 'టాస్' తెలిపింది.

ఈయన రోదసీ యానంలో మొదటి 24 గంటలు, భారత కాలమానం ప్రకారం సాయంత్రం 5-30 కు పూర్తి అయింది. అప్పటికి ఆయన పయనిస్తున్న "వోస్టాక్-5" రోదసీనౌక పదహారుసార్లు భూప్రదక్షిణ చేసి, 6,70,000 కిలోమీటర్లకు పైగా (సుమారు 4,16,000 మైళ్ళు) పయనించింది.

భూమినుండి రేడియో కంట్రోలు

(మిగతా 8 వ పేజీలో)

మాలోకం

"మీ ఫిలిం ప్రొడ్యూసరులందరు వొకేరకం చిత్రాలు తీస్తారుకదా కారణం ఏమంటారు."

"ఏముందండీ! ప్రతీ చిత్రంలో అదే హీరో, అదే హీరోయిన్, అదే రచయిత, అదే మ్యూజిక్ డైరెక్టర్, అదే డైరెక్టర్, అదే చూసేవాళ్లే అయితే మరి క్రొత్త ఎలా వస్తుందండీ?"

"ప. జర్మనీకి అణ్వస్త్రాలిస్తే ఉద్రిక్తత తగ్గడం కష్టం"

ఈ విషయం కృశ్చేవ్ స్పష్టం చేశారని బ్రిటిష్ లేబర్ పార్టీ నాయకుడు విల్సన్ ప్రకటన

లండన్, జూన్ 15

పశ్చిమ జర్మనీకి గనుక అణ్వాయుధాలిస్తే అంతర్జాతీయ ఉద్రిక్తత తగ్గే అవకాశం దూరమవుతుందని, సోవియట్ ప్రధాని కృశ్చేవ్ తనతో స్పష్టంగా చెప్పారని, బ్రిటిష్ లేబర్ పార్టీ నాయకుడు హెరాల్డ్ విల్సన్ నేడిక్కడ పత్రికా విలేకరులతో అన్నారు.

మాస్కో నుండి తిరిగి రాగానే ఈయన ఈ ప్రకటన చేశారు. కృశ్చేవ్ తో తాను జరిపిన [illegible] సంభాషణలను గురించి ఆయన వివరించారు.

జర్మనీ సమస్యను గురించి కృశ్చేవ్ చాల గట్టిగా మాట్లాడారని కూడా ఆయన తెలిపారు.

వెంకటిసారి సంభాషణలో జర్మనీ సమస్యను గురించి తాము చాలా నిర్మొహమాటంగా చర్చించామని ఆయన తెలిపారు. సోవియట్ ప్రభుత్వ వైఖరిని తాము స్పష్టంగా గ్రహించగలిగాము. కాని కృశ్చేవ్ జర్మనీ సమస్యపై చాల గట్టిగా మాట్లాడారని ఆయన తెలిపారు.

[illegible]లో గత [illegible]నాడు ఒక గోడ కూలి ఒక పిల్లవాడు, అతని తల్లి కూడా అక్కడికక్కడే మరణించారు,

విశాలాంధ్ర

కేంద్రమంత్రుల రాజీనామాలు

కేంద్ర మంత్రులు కేశవదేవ మాలవీయ, హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీంలు రాజీనామా యిచ్చినట్లు, త్వరలో వారు మంత్రివర్గం నుండి వైదొలగనున్నట్లు ప్రధాని నెహ్రూ పత్రికాగోష్ఠిలో ప్రకటించారు.

ఉపఎన్నికల్లో ఓడిపోయినందుకు ఇబ్రహీంను, కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికల ఖర్చుకు సెరాజుద్దీన్ కంపెనీనుండి 10 వేల రూపాయలు విరాళం పుచ్చుకొన్న ఘటనకూ, ఆ కంపెనీకి లైసెన్సుఇచ్చినఉదంతానికి ముడిపెట్టి, శ్రీ మాలవీయనూ రాజీనామా లివ్వవలసిందిగా కరుడుగట్టిన అభివృద్ధి విరోధకులు, ప్రజాసోషలిస్టుపార్టీ, జనసంఘ్ స్వతంత్రపార్టీ నాయకులు గగ్గోలు చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. అందుకు గుత్తవ్యాపార పత్రికలు, కాంగ్రెసులోనే ఉన్న అభివృద్ధి నిరోధకవర్గాలూ తాళం వేస్తూవున్న విషయమూ రహస్యమేమీ కాదు. ఏ కారణాలవలనైతే నేమి, ఏ మార్గాలవల్లనైతేనేమి లోహియా, కృపలానీలు ఉప ఎన్నికలలో గెలవడంతో ఈ అభివృద్ధినిరోధక ముఠాలు మరింత పుంజుకొన్నాయి వారు మరింత గొంతు చించుకోసాగారు. "నెహ్రూ రాజీనామా ఇవ్వాలి" అనేది వారి నినాదం. నినాదమే కాదు ప్రచారం ప్రచారమే కాదు వారి ధ్యేయమూ, మనసారా కోరే కోరికా కూడా.

అయితే ఏ నీతిసూత్రాలపైన, ఏ ప్రజాతంత్ర నియమ ప్రాతిపదికపైన వీరీ ఆందోళన కొనసాగించుతూ వచ్చారన్నదే ప్రశ్న.

సెరాజుద్దీన్‌కంపెనీ వ్యవహారం పార్లమెంటులో చర్చకు వచ్చినపుడే మాలవీయ రాజీనామా ఇస్తామన్నారు కాని ప్రధాని నెహ్రూ అంగీకరించలేదు సుప్రీంకోర్టు జడ్జి దాస్ ఈ వ్యవహారాన్ని విచారించి నివేదిక సమర్పించిన పిమ్మట, ఆ రాజీనామాను అంగీకరించారు. శ్రీ దాస్ కోరికపైననే ఆ నివేదిక రహస్యంగా ఉంచబడింది "టైమ్స్ ఆఫ్ ఇండియా" పత్రిక విలేకరి కథనం ప్రకారం, మాలవీయపై ఆరోపణలన్నిటిని శ్రీ దాస్ తిరస్కరించారనే తెలుస్తుంది అయితే సెరాజుద్దీన్ కంపెనీకి లైసెన్సు ఇవ్వడం సరియైనది కాదేమోనన్న సందేహాన్ని వెలిబుచ్చినట్లుతెలుస్తూంది

ఏది ఏమైనా శ్రీ దాసు నివేదిక బహిర్గతం కాకుండా అందులోని అంశాలపై ఊహాగానాలు చేయడం అనుచితమే అవుతుంది

వ్యక్తిగతంగాగాని, పార్టీ కోసంగాని అవినీతి చర్యలకు పాల్పడడాన్ని ప్రజానీకం ఎన్నడూ సహించదు. వర్తక కంపెనీలు కాంగ్రెస్ నిధులకు విరాళా లివ్వడాన్ని ఇందుకే వారు గర్హిస్తున్నారు ఇలాంటి విరాళాలను ఆధారంగా తీసుకొని ప్రభుత్వ యంత్రాంగంతో సంబంధాలేర్పరచుకొని ఆ కంపెనీలు స్వప్రయోజనాలను సాధించుకొంటాయి.

"ప్రభుత్వంలో ప్రజలకు విశ్వాసం కల్గాలంటే, అందుకు తగిన సంప్రదాయాలను సృష్టించాలి"ని ఈ వ్యవహారంపై పార్లమెంటులో చర్చ జరిగినప్పుడు శ్రీ మాలవీయ అన్నారు దాని పునరుద్ఘాటనే ఈ రాజీనామా అనవచ్చు అయితే ఈ రాజీనామాల కోసం ఆందోళన చేసి అభివృద్ధి నిరోధకులు పడవచ్చేది నీతి నియమ సూత్రాలకేనా ? కాదు.

ఇలాంటి ఘటనలను ఆధారం చేసుకుని సామ్రాజ్యవాద అనుకూలురూ, కుల మత తత్వవాదులు గుత్త వ్యాపారులు, బ్రిటిష్ అమెరికా పెట్టుబడిదారుల భాగస్థులు, ప్రభుత్వం అవలంబించే కొన్ని అభివృద్ధికర చర్యలకైనా అడ్డుతగలాలని కోరుతున్నారు. అందుకే వీరంతా కేంద్ర మంత్రివర్గంలోని కొందరిపై కత్తికట్టారు మొదట కృష్ణమీనన్‌పై కత్తి దూశారు. సరిహద్దు ఘర్షణ పుణ్యమా అని మీనన్‌ను గద్దె దింపగలారు. ఇప్పుడు మాలవీయను రాజీనామా చేసేటట్లు ఒత్తిడి తెచ్చారు

భారతప్రభుత్వ మూలసూత్రాలను మార్పించాలనే ధ్యేయంతోనే ఈ పచ్చి అభివృద్ధి విరోధకులు కుట్రలూ, కూహకాలూ ప్రారంభించారు కృష్ణమీనన్‌ను బలిగొన్నవారికి మాలవీయ రాజీనామా ఇచ్చిందాకా నిద్రపట్టింది కాదు.

సెరాజుద్దీన్ కంపెనీ వ్యవహారంలో ఒక్క మాలవీయ పేరు మాత్రమే గాదే ఉన్నది. మరి ఇతర మంత్రుల గురించి కూడా వింటున్నామే మరి ఎందుకు మాలవీయపైననే వారికి కక్ష ప్రభుత్వరంగంలో నూనె, ఇంధనాలశాఖ నిర్వహణ, సామ్రాజ్యవాదులకు, నూనె కంపెనీల పాదుపాలకు, వారి తొత్తులుగా అక్కడ వ్యవహరిస్తున్న కొందరు పెట్టుబడిదారులకు ఆగ్రహం కలించింది. అందుచేతనే ఈ అక్కసు అంతా.

కాంగ్రెస్ ఎన్నికల నిధికి కంపెనీలు విరాళాలివ్వడం గురించి ఆక్షేపించుతూ అభ్యుదయవాదులెంతోమంది ఎన్నోసార్లు ప్రకటించారు అందుచే ఇదేమీ మొదటిది కాదు అయితే అభివృద్ధి నిరోధక వర్గాలకు ప్రీతిపాత్రులయిన ఇతర మంత్రుల విషయంలో వారు వేలుపెట్టి చూపలేదు కాని మాలవీయ విషయంలో విరుతరాందోళన సాగించారు.

ఒక్క సెరాజుద్దీన్ వ్యవహారంలోనే గాదు, మంత్రుల అవినీతిపై ఎలాంటి విచారణ జరిగినా అందుకు మేము తప్పకుండా హర్షిస్తాము కాని ఈ విచారణల పేరుతో భారతప్రభుత్వం అవలంబించే కొన్ని అభ్యుదయ పంథాలను తిరగతోడడానికి, ఆ పంథాలను అనుసరిస్తున్న మంత్రులను పదవీచ్యుతుల్ని చేయడానికి అభివృద్ధి విరోధక ముఠాలు సాగించే దాడులను మాత్రం బట్టబయలు చేయకుండా సహించలేము

కేంద్ర మంత్రుల ఈ రాజీనామాలతో అభివృద్ధి విరోధకులు సంతృప్తిపడతారని భావించరాదు ప్రధాని నెహ్రూ రాజీనామా ఇవ్వాలనే వారి నినాదంలోని అంతర్యం ఇదే

దేశంలో అభివృద్ధి విరోధక శక్తులకు, దేశం వెలుపల సామ్రాజ్యవాద శక్తులకు లొంగి ప్రభుత్వం తన అభివృద్ధికర మూలసూత్రాలకు తిలోదకాలివ్వకుండా చూడవలసిన బాధ్యత చిత్తశుద్ధిగల కాంగ్రెస్ వారిపైన, ప్రజాతంత్ర శక్తులపైన ఉంది. "కుక్కను ఏదో పేరు పెట్టి దాన్ని ఉరి తీయి" అని ఇంగ్లీషులో ఒక సామెత ఉంది అలాగే ఏవో నిందలు సృష్టించి వాటిని ఆధారంగా తీసుకొని దేశంలో పెదకల్లోలం సృష్టించే అభివృద్ధి విరోధక ముఠాల ప్రచారం తంతును కనిపెట్టి ఉండాలి వారి ఉన్మాద ప్రచారాన్ని బట్టబయలుచేసి, వారి గగ్గోలులోని అసలు రహస్యాన్ని వెలడించి, మన స్వాతంత్ర్యాన్ని అభ్యుదయ విధానాలనూ, అప్రమత్తులమై పరిరక్షించుకోవటం ఎంతో అవసరం.

రిజర్వుబ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్

అధ్యక్షుడుగా మళ్ళీ డా. రాజబహదూర్‌గౌడ్ ఎన్నిక

హైదరాబాద్, జూన్ 16

రిజర్వు బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షులుగా వచ్చే సంవత్సరానికి కూడా డా. రాజబహదూర్ గౌడ్ నిన్న ఎన్నికయ్యారు.

శ్రీ వి. శివాజీరావ్ ఉపాధ్యక్షులుగాను, శ్రీ కె. వి. భద్రయ్య కార్యదర్శిగాను ఎన్నికయ్యారు. (వి. వి)

ప్రాజెక్టుల లాభనష్టాలు నిర్ణయించే సూత్రాలు

రూపొందించేందుకు

ప్రత్యేక కమిటీ ఏర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 12

ఏదైనా పథకం ఆర్థికంగా లాభదాయకమా కాదో నిర్ణయించే సూత్రాలను రూపొందించ వలసినదిగా ప్రణాళికా సంఘం ముగ్గురితో ఒక కమిటీని ఏర్పరచింది. ఇది ఇక ముందు చేపట్టే పథకాలకు వర్తిస్తాయి.

ఇప్పటివరకంటే సూత్రాలు లేక పోవడంవలన ఒక ప్రాజెక్టు ఆర్థికంగా లాభదాయకమా, కాదా అనే విషయంలో అనవసరమైన వివాదాలు చెలరేగుతున్నాయి ఒక ప్రాజెక్టు లాభనష్టాలను గురించి అందరూ అంగీకరించిన నిర్దిష్ట సూత్రాలను అనుసరించడం కూడా జరుగుతూ వచ్చింది.

ఉదాహరణకు బొకారో ఉక్కు కర్మాగారం నిర్మించే విషయంలో అది ఆర్థికంగా లాభదాయకం కాదని కేంద్ర రక్షణ ఆర్థిక సమన్వయ శాఖామంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి భావించారు. అయితే, భారీపరిశ్రమలమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం సరిగ్గా అందుకువ్యతిరేకమైన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

ప్రాజెక్టు లాభనష్టాలను అంచనా కట్టడానికి సూత్రాలను రూపొందిస్తే అటువంటి వైరుధ్యాలు తగ్గిపోతాయి. ప్రాజెక్టులను గురించి త్వరితంగా ఒక నిర్ణయానికి వచ్చేందుకు అవి బాగా తోడ్పడతాయి

ఈ కమిటీ నివేదిక ఈ సంవత్సరాంతానికి తయారవుతుందని ఆశించబడుతున్నది. అటుపైన దానిని ప్రణాళికా సంఘం పరిశీలించి అమలులో పెడుతుంది.

కమిటీలో శ్రీ పీతాంబరపంత్, డా. కె. యస్. కృష్ణస్వామి, డా. జే. పి. భట్టాచార్జీ గారలు సభ్యులు.

(పి. టి. ఐ)

బంగారం నిబంధనల లోపాలను తొలగిస్తామని శ్రీ మొరార్జీ

నదియాడ్, జూన్ 15

బంగారం నిబంధనలను మరింత ఫలితాన్ని కలుగజేసే టందుకుగాను, ఆ నిబంధనలలో లోపములేమైనా వుంటే తొలగిస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ ఇక్కడ చెప్పారు.

బంగారం దొంగరవాణాను అరికట్టడానికి బంగారం నిబంధనలను ప్రవేశపెట్టామని, బంగారం దొంగరవాణా వలన ఏటా రు 50, 60 కోట్లు దేశం నుండి బయటకు పోతున్నాయని ఆయన చెప్పారు. ఈ నిబంధనల అమలుకు అందరూ సహకరించాలని కోరారు.

ఓడే అనే గ్రామంలో ఒక ప్రాథమిక పాఠశాలకు ప్రారంభోత్సవం చేస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

టోకియో పోలీసులతో విద్యార్థుల ఘర్షణ

25 మంది పోలీసులకుగాయాలు

టోకియో, జూన్ 15

టోకియోలో వ్యాపార కేంద్రమైన కూడలిలో (500 మంది విద్యార్థులు పోలీసులతో ఘర్షణ పడ్డారు.

పార్లమెంటు భవనం దగ్గర ప్రదర్శన జరుపుతున్న విద్యార్థి ప్రదర్శకులను అడ్డగించడంతో తగాదా ప్రారంభమయింది. ఈ ఘర్షణలో 25 మంది పోలీసులు విద్యార్థుల వల్ల గాయపడ్డారు.

చైనాతో యుద్ధవిరమణ అశాశ్వతమని అప్రమత్తంగా వుండాలని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య శుక్రవారం నాడు హైదరాబాద్‌లో అన్నారు.

స్వాజీలాండ్ సమ్మెదారులపై బ్రిటిష్ సైనికుల ప్రయోగం

ఎంబాబానె, జూన్ 15

స్వాజీలాండ్‌లో కొంతకాలంగా సాగుతున్న జనరల్ సమ్మెను భగ్నం చేయడంలో, కెన్యానుండి వచ్చిన బ్రిటిష్ సైనికులు అప్పుడే ముమ్మరంగా పాల్గొనసాగారు.

ముఖ్య పట్టణం ఎంబాబానె సమీపంలో ఉన్న పిగ్స్ పీక్ వద్ద ఒక సభ జరుపుకుంటున్న కార్మికులపై బ్రిటిష్ పోలీసులు నేడు దారుణంగా లాఠీ ఛార్జి చేశారు. ఈ పోలీసులకు కాపుదలగా బ్రిటిష్ సైనికులు బ్రెన్ తుపాకులను ఎక్కుపెట్టి నిల్చున్నారు. ఈ అండ చూసుకొని పోలీసులు మరింత చెలరేగారు.

అంతే కాకుండా హేవ్‌లాక్ ఆస్బెస్టాస్ గనిలో, సమ్మె [illegible] చేసి, వారికి కూడా ఈ సైనికులు మద్దతునిచ్చారు.

కనీస వేతనాల కై గని కార్మికులు మూడువారాలుగా సమ్మె చేస్తున్నారు. ఇది జనరల్ సమ్మెగా పరిణమించి, స్వాజీలాండ్ గత అయిదురోజులుగా ఆర్థికంగా స్తంభించి పోయింది.

సమ్మె పోరాటాలను అణచడానికి అనవసరంగా బ్రిటిష్ సైనికులను రప్పించినందుకు దేశంలోని ఆఫ్రికన్ రాజకీయ నాయకులు తీవ్ర నిరసన ప్రకటించారు. కార్మికుల ప్రదర్శనలు కూడా జరిగాయి ప్రదర్శకులను పోలీసులు దారుణంగా లాఠీ ఛార్జి చేసి చెదరగొట్టారు.

అనవసర బ్రిటిష్ సైనికుల పూర్తి ఉపసంహరణకు [illegible] చేస్తూ వున్నారు

స్వాజీలాండ్ నుండి బ్రిటిష్ సేనల్ని ఉపసంహరించాలి

ద. ఆఫ్రికా ట్రేడ్‌యూనియన్ డిమాండు

జోహాన్స్‌బర్గ్, జూన్ 15

స్వాజీలాండ్‌నుండి బ్రిటన్ తన సేనలను ఉపసంహరించుకోవాలని దక్షిణాఫ్రికా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, ఆఫ్రికా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యనిర్వాహక కమిటీ డిమాండు చేశాయి.

"స్వాజీలాండ్ కార్మికులకు సంఘీభావం తెలుపుతున్నాము. కార్మికులతో సంప్రదించడానికి బదులు బ్రిటిష్ ప్రభుత్వం బలప్రయోగానికి దిగింది" అని ఈ కార్మిక సంస్థలు ఇక్కడి బ్రిటిష్ హైకమిషనర్ కార్యాలయానికి నిరసనపత్రం అందజేశాయి.

పారిశ్రామిక వినియోగానికి బంగారం పర్మిట్లు

బంగారంబోర్డు నిర్ణయం

బొంబాయి, జూన్ 15

పారిశ్రామికంగా బంగారాన్ని నిజంగా వినియోగించే వారికి బంగారాన్ని కొనుక్కోవడానికి పర్మిట్లు ఇవ్వడానికి, బంగారం బోర్డు నిర్ణయించింది.

గత సంవత్సరాల్లో పారిశ్రామిక సంస్థ ఎంత బంగారాన్ని వాడిందీ రుజువు చేసినదానినిబట్టి, వాటికి పర్మిట్లు ఇవ్వబడతాయి.

బంగారం నిబంధనల అమలు తీరును గురించి బోర్డు సమీక్షించింది.

ఈ నిబంధనల వలన, స్వర్ణకారులు ఎదుర్కొనే నిరుద్యోగాన్ని గురించి, వారికి పునరావాసం కల్పించు విషయం గురించి బోర్డు చర్చించింది.

అఖిలభారత స్వర్ణకారసంఘం ప్రతినిధులు, బోర్డు సభ్యులను కలుసుకుని ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. స్వర్ణకారులకు పునరావాసం కల్పించు విషయంలో వారి కోర్కెలను ఆ పత్రంలో తెలిపారు.

కొత్తనగల తయారీకి 14 కారట్ల బంగారాన్ని వినియోగించాలనే నిబంధనను సడలించాలని స్వర్ణకారుల ప్రతినిధులు కోరిన ఆ విధానాన్ని సడలించడం వీలుకాదని బోర్డు అధ్యక్షులు శ్రీ కోటక్ స్పష్టం చేశారు.

నిరుద్యోగులైన స్వర్ణకారులకు పునరావాసం కల్పించడానికి రాష్ట్ర కేంద్రప్రభుత్వాలు తీసుకొన్న చర్యలను ఆయన వారికి చెప్పారు.

సంవత్సరాంతంలో అంతిమ శిస్తు రశీదులు

రాష్ట్ర ప్రభుత్వంచే ఉత్తర్వు

హైదరాబాద్, జూన్ 15

ప్రతిసంవత్సరం చివర రైతులు శిస్తు చెల్లింపుకు సంబంధించిన అంతిమ రశీదులనుఇవ్వవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం ఒక ఉత్తర్వుచేసింది. ఈ రశీదులపై కరణం, మునసబు, పట్వారీలు సంతకాలు చేస్తారు. (వి. వి)

ఆయిల్ ఇంజన్లకు అప్పులు

రాష్ట్ర ప్రభుత్వంచే రు 12 లక్షల మంజూరు

హైదరాబాద్, జూన్ 15

ఆంధ్ర తెలంగాణా ప్రాంతంలోని వ్యవసాయదారులు, ఆయిల్ ఇంజన్లు, ఎలక్ట్రిక్ మోటారులను కొనుక్కోవడానికి తక్కువ వడ్డీకి అప్పులు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం రు. 14 లక్షలు మంజూరు చేసింది.

సిల్కు వర్కర్సు యూనియన్ స్థాపన

ఖమ్మం, జూన్ 13

ఖమ్మం పట్టణ సిల్కు వర్కర్లంతా [illegible] సమావేశమయ్యారు. పట్టణ సిల్కు వర్కర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ [illegible] సిల్కు వర్కర్సు యూనియన్ అధ్యక్షులు శ్రీ [illegible] సభలో పాల్గొన్నారు.

ప్రస్తుతం [illegible] "సిల్కు" [illegible] విపరీతమైన ధరల పెరుగుదలవల్ల కార్మికులకు [illegible] వస్తువుల ధరలు పెరిగినందువల్ల ప్రస్తుత [illegible] 1 కి 14 న.పై. [illegible] 15 న.పై. పెంచాలని తీర్మానం చేశారు. కార్మికుల [illegible] ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి గావించారు.

రక్షణనిధికి [illegible] కార్మికులు [illegible] తీర్మానంలో కోరారు.

శ్రీ [illegible] అధ్యక్షులుగా, శ్రీ [illegible] కార్యదర్శిగా కార్యనిర్వాహక వర్గాన్ని ఎన్నుకొన్నారు.

కోయంబత్తూరు జైలునుండిముగ్గురు ఖైదీల పరారీ

కోయంబత్తూరు, జూన్ 16

కోయంబత్తూరు సెంట్రల్ జైలు నుండి గతరాత్రి ముగ్గురు ఖైదీలు పారిపోయారు. పోలీసులు వారికోసం వెతుకుతున్నారు.

తమ గదిలోవున్న ఇనుప కటకటాలను తొలగించి, 14 అడుగుల ఎత్తువున్న జైలు గోడలను దూకి వారు పారిపోయినట్లు పోలీసులు చెబుతున్నారు.

దక్షిణభారత హిందీ ప్రచారసభ రజతోత్సవాలు

గుంటూరు, జూన్ 14

1963 జూలై 21, 22 వ తేదీలలో జరుగనున్న దక్షిణభారత హిందీ ప్రచారసభ (ఆంధ్ర) రజతోత్సవ మహాసభలను, హిందీ ప్రచారక సమ్మేళనమును జయప్రదం చేయుటకు అందరి సంపూర్ణ సహాయమును అందజేయవలెనని ఆంధ్రప్రదేశ్‌లో హిందీ ప్రచారమునకు సంబంధించి కోరుతూ దక్షిణ భారత హిందీ ప్రచారసభ (ఆంధ్ర) కార్యవర్గ సభ్యులు, జిల్లా మండలాల అధ్యక్ష, కార్యదర్శుల సంయుక్త సమావేశంలో తీర్మానించారు.

ఈ సంయుక్త సమావేశం జూన్ 7న దక్షిణభారత హిందీ ప్రచారసభ (ఆంధ్ర) [illegible] శాఖా కార్యాలయములో శ్రీ [illegible] వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతన జరిగింది.

కేంద్ర ప్రభుత్వ హోం మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిగారు దక్షిణ భారత హిందీ ప్రచారసభ (మద్రాసు)కు అధ్యక్షులుగా నుండుటకు అంగీకరించిన సందర్భమున సంతోషిస్తూ, వారు దక్షిణ భారతహిందీ ప్రచారసభ (ఆంధ్ర) రజతోత్సవాలను ప్రారంభించుటకు హైదరాబాదు రావలెనని ఆహ్వానించారు. ఈ సందర్భముగా వారికి ఆంధ్రప్రదేశ్‌లో హిందీ ప్రచారము, హిందీ టీచర్ల సమస్యలను గురించి వినతిపత్రము సమర్పించుటకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యా, ఆర్థిక మంత్రులను కలిసి, హైస్కూళ్ళలో పని చేయు హిందీటీచర్ల సమస్యలను గురించి మెమొరాండం సమర్పించుటకు నిర్ణయించారు.

అమెరికా దక్షిణ రాష్ట్రాలలో ముమ్మరంగా నీగ్రోల అరెస్టు

జాక్సన్, (మిసిసిపి) జూన్ 15

హత్యగావింపబడిన నీగ్రో నాయకుడు మెడ్గార్ ఎవర్స్ అంత్యక్రియల అనంతరం, నీగ్రోలు అనేకచోట్ల ప్రదర్శనలు చేశారు. "ఎవర్సు హంతకుని పట్టుకోవాలి" అంటూ వారు నినాదాలిస్తూండగా పోలీసులు వారిపై దాడిచేశారు. [illegible] నీగ్రోలను [illegible] పడవేశారు.

"ఎవర్సును హత్య చేసిన హంతకుడు కావాలి" "మాకు స్వాతంత్ర్యం కావాలి" అని ప్రదర్శకులు నినాదాలిచ్చారు. ఆ సందర్భంగా పోలీసులు 70 మంది నీగ్రోలను అరెస్టు చేశారు.

డాన్విల్లీలో అరెస్టులు

వర్జీనియా రాష్ట్రానికి చెందిన డాన్విల్లీలో పోలీసులు జాతి విచక్షణ వ్యతిరేక ప్రదర్శకుల్లో 19 మందిని అరెస్టు చేశారు.

మేరీలాండు రాష్ట్రంలోని కేంబ్రిడ్జి నగరంలో, నీగ్రో, తెల్లజాతుల నాయకుల సమావేశం జరిగింది. నగరంలో ఎప్పటిలా ఉద్రిక్తత కొనసాగుతూనే ఈ సమావేశం జరిగింది.

ఇండ్లస్థలాలపై పట్టాలకు అభ్యర్థన

రామచంద్రపురం, జూన్ 12

తూర్పుగోదావరిజిల్లా, రామచంద్రపురంలో శ్రీ రామగోపాల్ సినిమా హాలు వెనుక, కాకినాడ రోడ్డు, [illegible] రైలు కట్టపై ఇళ్ళు కట్టుకున్న వారి సభ 7 వ తేదీన జరిగింది. డా॥ [illegible] రామారావుగారు అధ్యక్షత వహించారు.

ఈ సభలో కాపుర సభ్యులు శ్రీ [illegible] శ్రీ [illegible] జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ [illegible] ప్రసంగిస్తూ ఇళ్ళ స్థలాలకు పట్టాలు పొందుటకు ఆందోళన సాగించాలని కోరారు.

తాము ఈ ఇళ్ల స్థలాలలో [illegible] నివసిస్తున్నందున పట్టాలు మంజూరు చేయాలని ఒక తీర్మానం చేశారు.

ఆ రాత్రి [illegible] బహిరంగసభ జరిగింది. సభకు శ్రీ [illegible] అధ్యక్షత వహించారు. [illegible] శ్రీ [illegible] గార్లు ప్రసంగించారు.

మున్సిపల్ శానిటరీ మేస్త్రీలకు దుస్తులు

జి. వో.లను పాటించాలని రాష్ట్రసంఘ తీర్మానం

రాజమండ్రి, జూన్ 15

ఆంధ్రరాష్ట్ర మున్సిపల్ శానిటరీ మేస్త్రీలసంఘ సర్వసభ్య సమావేశం రాజమండ్రి టౌనుహాలులో సంఘాధ్యక్షులు శ్రీ తోట అప్పారావు (రాజమండ్రి)గారి అధ్యక్షతన 9వ తేదీన జరిగింది

సమావేశమునకు సుమారు 60 మంది ప్రతినిధులు హాజరైనారు.

రాష్ట్రసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ [illegible] అప్పారావు (ఏలూరు) గారు [illegible] జరిగిన కార్యక్రమాన్ని సమీక్షించారు. [illegible] శానిటరీ మేస్త్రీలు [illegible] వివరించారు

జి. ఓ. ఎం. ఎస్. నెం. 1291 1-6-60 తేదీ ప్రకారం [illegible] జి. ఓ. ఎం. ఎస్. నెం. 714 26-3-60 తేదీ జి. ఓ. ఎం. ఎస్. నెం. 1621 6-7-62 తేదీ ప్రకారం శానిటరీ మేస్త్రీలకు [illegible] దుస్తులు ఇవ్వాలని తీర్మానించారు. [illegible]

శ్రీ తోట అప్పారావు (రాజమండ్రి) అధ్యక్షులుగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. (వి. వి)

పెదగాదెలవర్రు పాలేర్ల సంఘం

పెదగాదెలవర్రు, జూన్ 14

తెనాలి తాలూకా పెదగాదెలవర్రు గ్రామ పాలేర్ల సమావేశం 7 వ తేదీన జరిగింది. [illegible] శ్రీ [illegible] జోసఫ్ అధ్యక్షత వహించారు. సమావేశానికి 80 మంది పాలేర్లు హాజరైనారు.

గ్రామ పాలేర్ల సంఘానికి అధ్యక్షులుగా శ్రీ [illegible], కార్యదర్శిగా శ్రీ [illegible] మరి [illegible] కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

వచ్చే సంవత్సరం నుండి [illegible] పాలేర్ల జీతాలు [illegible] పెంచాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

సంవత్సరానికి కనీసం 12 [illegible] తీర్మానించారు.

[illegible] వ్యవసాయ కార్మిక సంఘం [illegible] ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

విజయవాడ

మృతవీరుల స్మారకసభ

18-6-63 తేదీ రాత్రి 9 గంటలకు

ఆంజనేయవాగు (డాంగేనగర్ సెంటరు)

అధ్యక్షులు : శ్రీ తమ్మిన పోతరాజుగారు యం. యల్. ఏ.

ఉపన్యాసకులు : శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ యం. యల్. ఏ.

శ్రీ బూరాడ సీతారామయ్య

కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్.

శ్రీ ఉప్పలపాటి రామచంద్రరాజు

(మున్సిపల్ కౌన్సిలర్)

సభానంతరం కృష్ణాజిల్లా కళాదళంచే బుర్రకథ చెప్పబడును.



లేఖలు

మెట్రిక్ మార్కులు పంపటంలో జాప్యం

అయ్యా,

నేను 1963 మార్చిలో మెట్రిక్ ప్యాసయిన ఒక విద్యార్థిని. ఇప్పటికి కనీసం నెలక్రిందట మీ పత్రిక ద్వారా మా ఫలితములు వెల్లడయినవి, అప్పటికి వారంలోగా మా పరీక్ష మార్కులు ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు పంపవలసి యున్నది. మా ఫలితములు వెలువడిన చాల రోజులకు ప్రకటించిన శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ఫలితములు ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షాఫలితములకు చెందిన మార్కులు, రిజిస్ట్రార్ ఇప్పటికే ఆ యా విద్యార్థులకు అందినవి. కాని నేటివరకు మా మార్కులు ఏ విశ్వవిద్యాలయము నుంచి అందలేదు కాలేజీలలో చేరుటకు మార్కులు తెలియకుండా ప్రవేశార్హత ఉండదు. తిరిగి సెప్టెంబరులో పరీక్షకు వెళ్ళవలసిన మెట్రిక్ విద్యార్థులకు తమ మార్కులు తెలియనిదే, పరీక్షకు తయారగుటకు వీలులేదు. సెప్టెంబరు తొమ్మిదిన పరీక్షలు ప్రారంభమగును. జూలై 15 లోపుగా ఫీజు చెల్లించవలెను.

సి. హెచ్. [illegible]

గుంటూరు

నాగర్ కర్నూలు "టాకా" వాటాల పంపకంలో ఆలస్యం

అయ్యా,

నైజాం ప్రభుత్వ కాలంలో ప్రతి తాలూకాలోను (తాలూకా అగ్రికల్చరల్ కో-ఆపరేటివ్ సొసైటీ) ఏర్పడి ప్రజలనుండి ప్రతి వాటాను 10 నుండి ఒక [illegible] వరకు బలవంతంగా వసూలు చేసి యున్నారు. [illegible] తాలూకా [illegible] స్వయంగా పని చేయక ప్రజల వాటాధనము ఏమైనది తెలియబడలేదు.

జాగీర్దారుల రద్దు తర్వాత నాటితాలూకా స్వయంపాలక [illegible] ఒక తాలూకా గ్రామాలు మరొక తాలూకా క్రిందికి వచ్చుట చేత ఈ వాటాదారుల పరిస్థితి అయోమయంగా అగాధములో పడిపోయింది.

పూర్వం నాగర్ కర్నూలు తాలూకా గ్రామాలు కొల్లాపూర తాలూకా క్రిందికి వచ్చిన వాటా పెట్టుబడుల వసూలు [illegible] 15 సం.నుండి 20 సం.వరకు [illegible] జనరల్ బాడీ సమావేశం [illegible] అధికారులు [illegible]

కొంతకాలానికి ఈ సొసైటీని కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీగా మార్చి (సి. ఎం. ఎస్) "టాకా" [illegible] ఎక్కడ ఎవరికి [illegible] అయోమయంగా వుండేది.

ఇట్టి పరిస్థితిలో నాటి ఎ. పి. సి. సి. సభ్యుడైన శ్రీ [illegible] వెంకటరెడ్డిగారు 13 9 [illegible] రిజిస్ట్రారుకు [illegible] వాటాదారుల వాటాలు తిరిగి ఇప్పించవలెనని కోరినారు. [illegible] డిప్యూటీ రిజిస్ట్రారు 2-5-63 న వాటాదారులకు తమ డబ్బు వాపసు చెల్లించవలెనని సమాధానమిచ్చారు.

10.4.63న నాగర్ కర్నూలు కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ జనరల్ బాడీ సమావేశం జరిగినప్పుడు [illegible] తాలూకా [illegible] వాటాదారుల వాటా ధనము వాపసు యివ్వబడునిగాని, లేక కొల్లాపూరం మళ్ళీ వర్తక కో-ఆపరేటివ్ సొసైటీకి దఖలు పర్చబడునిగాని కోరితే అప్రకారంగా అనుమతించబడునని తీర్మానించడమైనది.

కాబట్టి వాటాదారులందరూ విడివిడిగా నాగర్‌కర్నూలు కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీకి దరఖాస్తులు ఇచ్చి వాటాధనమును పొందగలరు. కాని ఆ తీర్మానాన్ని ప్రజలందరికి తెల్పకుండా అతి గోప్యంగా వుంచటము గాని అందరూ తెలుసుకోవాలి. కోఆపరేటివ్ రిజిస్ట్రారు తీర్మానాన్ని అమలు జరపాలని కోరుచున్నాను.

కె. గోపాలరావు.

లంబాడీ కాలనీభూమి పరిహారమివ్వటంలో ఆలస్యం

అయ్యా,

హుజూరునగర్ తాలూకా [illegible] గ్రామపంచాయతీలోని జానకినగర్ లంబాడీలకు ఇప్పటికి [illegible] సంవత్సరముల క్రితం కాలనీ నిర్మాణం జరిగింది. ఈ కాలనీ నిర్మాణానికి ప్రభుత్వం ధనసహాయం చేసింది.

కొందరు రైతుల భూములను ఒకచోటుకు చేర్చి కాలనీకి కావలసినభూమిని ఆ తండా లంబాడీలు 11 మంది నుండి పట్టా భూములు ఏడు ఎకరములు తీసుకున్నారు. ఆ భూమి ఎకరానికి [illegible] రూపాయల నష్ట పరిహారము యిస్తామని చెప్పబడింది. ఈ విషయం [illegible] డైరక్టర్ స్వయముగా మాకు చెప్పిన విషయం. కాని ఆరు సంవత్సరములు గడచిపోయినా ఆ భూములకు నష్ట పరిహారం రాలేదు

ఈ లంబాడీలకు ఇతరత్రా ఏ భూములు లేవు ఆర్థికస్థితి గలిగినవారు కూడా కాదు. చాలా పేదవారు. [illegible]

అంతేగాక ఇక్కడ [illegible] పాఠశాల నిర్మాణం చేశారు. ఈ పాఠశాలకు [illegible] ఎంత [illegible] ఎవరికి తెలియదు. [illegible] లంబాడీలకు [illegible] అందజేయాలని కోరుతున్నాను.

ఇట్లు,

డి. నాగార్జునరావు,

[illegible] గ్రామ పంచాయతీ.

పి. యు. సి.

ఆంధ్ర యూనివర్సిటీ

అయ్యా,

ఇప్పటివరకూ ఆంధ్ర యూనివర్సిటీవారు పి. యు. సి. కి మూడవ పార్టులో రెండు సబ్జక్టులు ఉన్నట్లే [illegible] ఆంధ్ర [illegible] కాలేజీ, విశాఖపట్నం [illegible] రెండు సబ్జెక్టులు మాత్రమే ఉన్నట్లు వారి దరఖాస్తు ఫారములో స్పష్టపరిచారు కాని ప్రభుత్వం వారు [illegible] ఆర్. ఆర్. [illegible] కాలేజీలో [illegible] సబ్జెక్టులు [illegible] దరఖాస్తు ఫారంలో పంపిన ఇన్‌స్ట్రక్షన్సులో వ్రాసి యున్నారు. ఎక్కువ [illegible] స్పష్టముగా తెల్పలేదు. ఇప్పటికైనా ఆంధ్ర యూనివర్సిటీ వారు దీనిని గురించి పత్రికాముఖంగా తెల్పుతారా!

కె. వెంకట్రావు, విజయవాడ.

భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీల సిబ్బందికి శిక్షణ

రామచంద్రపురం, హరిద్వారం, తిరుచిరపల్లిలో

న్యూఢిల్లీ, జూన్ 15

భారీ విద్యుత్పరికరాల (భారత) సంస్థకు చెందిన మూడు పెద్ద ఫాక్టరీలకు శిక్షణా పాఠశాలలు వచ్చే నెలలో ప్రారంభం కానున్నవి. తిరుచిరపల్లి, రామచంద్రపురం, హరిద్వారంలలో ఈ పాఠశాలలను నెలకొల్పనున్నట్లు అధికారయుతంగా తెలియవచ్చింది.

ఒక్కొక్క పాఠశాలలోనూ, రెండు శిఫ్టుల్లో ఎనిమిదివందలమంది శిక్షణ పొందుతారు. తిరుచిరపల్లిలో జూలై 4న, రామచంద్రపురంలో జూలై 8న, హరిద్వారంలో జూలై 19న పాఠశాలలను ప్రారంభించవలసివుంది. ఈ మూడు పాఠశాలలను భారీ పరిశ్రమలమంత్రి శ్రీ [illegible] లాంఛనప్రాయంగా ప్రారంభంచేస్తారని అనుకుంటున్నారు. తిరుచిరపల్లిలో హై ప్రెషర్ బాయిలర్ కర్మాగారం, రామచంద్రపురంలో భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ, హరిద్వారంలో భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీకోసం ఈ సిబ్బందికి సాంకేతిక తర్ఫీదు ఇస్తున్నారు.

మొదటి రెంటినీ జెకోస్లోవేకియా సహాయంతోనూ, మూడవ దానిని సోవియట్ సహాయంతోను నిర్మిస్తున్నారు.

భర్తరఫ్ అయిన రైల్వే ఉద్యోగులు

శ్రీ కె. యల్. నరసింహం గారికి రైల్వేల మంత్రి లేఖ

హైదరాబాద్, జూన్ 16

రైల్వేలలో డిస్మిస్ చేయబడి తిరిగి ఉద్యోగాలు ఇచ్చిన కొంతమంది రైల్వే ఉద్యోగస్తుల సర్వీసు బ్రేక్ చేయరాదని రైల్వే బోర్డు చేసిన నిర్ణయాన్ని కేంద్ర రైల్వేమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ నేడు శ్రీ కె. యల్. నరసింహం (యం. పి.) గారికి తెలియచేశారు.

ఈ విషయమై శ్రీ కె. యల్. నరసింహం రైల్వేమంత్రిత్వశాఖకు ఉద్యోగస్తుల కష్టాలను గురించి ఇంతకుముందు తెలియచేశారు దానికి సమాధానంగా ఈ సమాచారాన్ని కేంద్ర మంత్రి అందచేశారు. (వి. వి.)

లావోస్‌లో మరొక స్థావరం పాథెట్ లావో వశం

సౌవన్న ఫౌమా నిరసన

వియంటియాన్, జూన్ 15

జార్స్ మైదానంలో తటస్థ (సౌవన్న ఫౌమా) పక్షం సేనల అధీనంలో ఉన్న ఖాంగ్ ఖాంగ్ హాంగ్ అనే నగరాన్ని గురువారం నాడు పాథెట్ లావో సేనలు వశం చేసుకున్నాయని, ప్రధాని సౌవన్న ఫౌమా కార్యాలయం నుండి నేడొక ప్రకటన వెలువడింది.

అక్కడి తటస్థ సేనలు వెనక్కు తగ్గాయని ఈ ప్రకటన తెలిపింది.

జెనీవా ఒప్పందాన్ని పాథెట్ లావో ఈ విధంగా కొత్తగా ఉల్లంఘించిందంటూ సౌవన్న ఫౌమా, తన నిరసనను ప్రకటించారు. 1962 నాటి జెనీవా ఒప్పందం [illegible] పాథెట్ లావో పక్షం వ్యవహరిస్తున్నదని చెప్పేందుకు ఇది నిదర్శనమని ఆయన, లావోస్‌లోని అంతర్జాతీయ అజమాయిషీ సంఘం అధ్యక్షుడు, భారత ప్రతినిధి అయిన అవతార్ సింగ్‌కి రాసిన లేఖలో తెలిపారు. ఈ ఉల్లంఘనను గురించి జెనీవా సమావేశ సహాధ్యక్షులయిన బ్రిటన్, సోవియట్ విదేశాంగ మంత్రులకు తెలియచేయవలసిందనికూడా ఆ లేఖలో ఆయన అవతార్ సింగ్‌ని కోరారు.

దక్షిణ లావోస్‌లోని అట్టాపో నగరంపై "ఉత్తరవియత్నాం సేనలు" దాడి చేస్తున్నాయని జనరల్ ఫౌమీ నోసవాన్ మితవాద సైనికవర్గాలవారు ఆరోపిస్తున్నారు.

రెండురోజులక్రితం ఆ నగరంపై పాథెట్ లావో సేనలు ఫిరంగులు పేల్చాయని, [illegible] అన్నారు.

"ఈ ఉత్తరవియత్నాం సైనికులు కూడా కావడంతో ఆ దండయాత్ర పాథెట్ లావోది కాదు" అని వీరు ముందుగానే చెప్పుకుంటున్నారు.

దక్షిణలావోస్‌లో తమ అధీనంలో ఉన్న ప్రాంతాల గ్రామాల్లోకి జనరల్ నోసవాన్ సైనికదళాలు చొరబడ్డాయని, అందువల్ల తాము ఎదురు దాడి చేయక తప్పలేదని, పాథెట్ లావో అధికారి ఒకరు, నేడు అసలు విషయాన్ని వివరిస్తూ ప్రకటన చేశారు.

అట్టాపో నగరంచుట్టూ ఉన్న ప్రదేశం, గత రెండు సంవత్సరాలుగా పాథెట్ లావో సేనల అధీనంలో ఉన్నదని ఈయన స్పష్టం చేశారు.

తన రాజీనామాపై ఒకటి రెండు రోజుల్లో మాలవీయా ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 15

కేంద్ర మంత్రివర్గంనుండి రాజీనామా యిచ్చిన శ్రీ కె. డి. మాలవియా త్వరలో ఒక ప్రకటన చేస్తారు.

మీ రాజీనామాకుగల కారణాలను వివరిస్తూ ప్రకటన చేయగలరా అని ప్రశ్నించగా శ్రీ మాలవియా యిలా అన్నారు:

ప్రజలనుదేశించి ఒక ప్రకటన చేయవలసిన బాధ్యత నాపైవుంది. ఒకటి రెండు రోజుల్లో ఒక ప్రకటనను చేయగలను.

శ్రీ మాలవియా తన రాజీనామాను జూన్ 9వ తేదీన ప్రధాన మంత్రికి పంపించారు. దానిని తాను అంగీకరించినట్లు ప్రధానమంత్రి నేడు ప్రకటించారు.

భారత సందర్శనకు కెన్నెడీ ఆమోదం

న్యూఢిల్లీ, జూన్ 15

భారతదేశాన్ని సందర్శించడానికి అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ ఆమోదించారని నేడు ప్రధాని నెహ్రూ పత్రికా గోష్ఠిలో తెలియచేశారు.

అయితే, అందుకు ఒక తేదీని ఇంకా నిర్ణయించలేదని, బహుశా ఆయన శీతాకాలంలో రావచ్చునని ప్రధాన మంత్రి తెలిపారు.

దక్షిణ వియత్నాంలో బౌద్ధుల ఊరేగింపు వాయిదా

సైగాన్, జూన్ 15

దక్షిణవియత్నాంలో ఏర్పడిన మత సంక్షోభాన్ని తొలగించటంకోసం జరిగిన ఒప్పందానికి ప్రమాదం ఏర్పడటం మూలంగా, హత్యకు గురి అయిన బౌద్ధ సన్యాసి అంత్యక్రియల సందర్భంలో బౌద్ధనాయకులు తలపెట్టిన ఊరేగింపును ఆఖరిక్షణంగా వాయిదా వేసుకున్నారు.

ఇంతకు ముందు. అధ్యక్షుడు డిమ్ ప్రభుత్వంతో, బౌద్ధనాయకులు 'మైత్రీ ప్రాయమైన' ఒప్పందం చేసుకున్నారని, అభిప్రాయభేదాలు [illegible]

శిక్ష విధించిన ఊరేగింపు విరమించవలసిందిగా ప్రభుత్వం అంతకు ముందు బౌద్ధులను కోరింది.

ప్రధాన బౌద్ధ నాయకుడు టిచ్ టిన్ ఖిట్, ఈఒప్పందంపట్ల అసంతృప్తితో వున్నారని కొంతమంది అంటున్నారు.

మత భరణాస్పదులు(?), బౌద్ధులు కూడా [illegible] సహా [illegible] ఎదురు దెబ్బ [illegible] బౌద్ధనాయకులకూ మధ్య ఒప్పందం కుదిరిందని అధికార వర్గాలు చెప్పాయి.

ఇటీవల కొన్నాళ్ళ ఉద్యమానికి కేంద్రం పెద్దదైనది ఆందోళన జరుగుతున్న ఈ సంవత్సరంగా ప్రభుత్వ మత విధానాలకు నిరసనగా ఒక బౌద్ధసన్యాసి, బహిరంగ ప్రదేశంలో తన్ను తాను కాల్చుకొని ఆహుతి కావడం జరిగింది.

హైదరాబాద్, జూన్ 15

తెలంగాణలో ప్రయివేటు మోటారు సర్వీసు యజమానులకూ, ఆ రంగంలో పనిచేసే ఫిట్టర్ శ్రీ యమ్. వి. రత్నంకూ మధ్యగల పారిశ్రామిక వివాదాన్ని ప్రభుత్వం, గుంటూరు లేబర్ కోర్టుకు బదిలీ చేసింది. (వి. వి.)

హైదరాబాద్, విజయవాడ గుంటూరు, విశాఖపట్టణాల అభివృద్ధికి బృహత్ ప్రణాళిక

హైదరాబాద్, జూన్ 15

హైదరాబాదు పట్టణాన్ని అందంగా అభివృద్ధి చేయడానికి పట్టణ మునిసిపల్ కార్పొరేషన్ రూపొందించిన భారీ ప్రణాళికను ముఖ్యమంత్రి నేడు ఆవిష్కరించారు.

(ఈవార్త క్లుప్తంగా నిన్న ఇచ్చాం మిగతా వివరాలివి: సం.)

పట్టణ ప్లానింగ్ ప్రదర్శనను ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేస్తూ, మన రాష్ట్రంలో పట్టణాల అభివృద్ధికి కృషి చేయవలసి వున్నదన్నారు.

రాష్ట్ర ఎక్సైజ్ శాఖామంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ అధ్యక్షత వహించారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో పట్టణాలలో ఏర్పడుతున్న సమస్యలను గురించి మాట్లాడుతూ, విజయవాడ పట్టణ అనుభవాన్ని గురించి చెప్పారు.

"ఈ పట్టణంలో కృష్ణానది కాలువల ప్రక్కనవున్న గుడిసెలను తొలగించి, వారికి వేరే, అన్ని వసతులతో ఒక కాలనీ నిర్మించడం జరిగింది. అయితే వారు తమ ఇంతకు పూర్వపు స్థలాలలోనే గుడిసెలు నిర్మించుకుంటున్నారు" పట్టణ ప్రణాళికలకు ప్రజల సహకారం అవసరమని ఆయన అన్నారు.

ఇండ్ల నిర్మాణంలో ఉపయోగానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని, అటుపైన కొద్ది ఖర్చుతో వాటిని అందంగా తయారుచేయడానికి ప్రయత్నించాలని ఆయన అన్నారు.

రాష్ట్ర మునిసిపల్ వ్యవహారాల శాఖామంత్రి శ్రీ [illegible] వెంకటరామయ్య ప్రసంగిస్తూ, మన రాష్ట్రంలో హైదరాబాదు నగరమేకాక, ఇతర పట్టణాలు కూడా అభివృద్ధి చేయవలసిన అవసరం యున్నదన్నారు.

మొదట పట్టణాలలో రోడ్లను విస్తృతి పరచి, రాకపోకలకు మంచి సదుపాయం కల్పించవలసి వుంటుంది. అనుమతిలేని కట్టడాలను నిరోధించాలి. ప్రభుత్వ భవనాలను కట్టేటప్పుడు, భారతీయ, ఆంధ్ర సాంప్రదాయాలను అనుసరించాలని శ్రీ వెంకట్రామయ్య అన్నారు.

శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ తమ ప్రసంగంలో హైదరాబాద్ పట్టణ అభివృద్ధి చరిత్రను తెలియచేశారు. విజయవాడ, విశాఖపట్నం, వరంగల్లు లాంటి ప్రముఖ పట్టణాలను మాత్రమేగాక, యాత్రికుల కేంద్రాలయిన భద్రాచలం, తిరుపతి, శ్రీశైలం లాంటి పట్టణాలను అభివృద్ధి చేయవలసిన అవసరం యున్నదని ఆయన అన్నారు.

విశాఖపట్నం అభివృద్ధి చెందిన ముఖ్యమయిన రేవు పట్టణంగా మారే అవకాశాలున్నాయి అని ఆయన తెలియచేశారు.

పటణ ప్లానింగ్ డైరక్టర్ శ్రీ ఫిరూజుద్దీన్ ప్రసంగిస్తూ ఆంధ్ర దేశంలోని పట్టణ అభివృద్ధికై ఉన్న మాస్టరు పథకాన్ని వివరించారు.

హైదరాబాదు పట్టణానికి సంబంధించిన మాస్టర్ ప్లాను మున్సిపల్ కౌన్సిలుకు సమర్పించడం జరిగింది. విశాఖపట్నం, గుంటూరు, విజయవాడ పట్టణాలకుసంబంధించిన మాస్టరు ప్లానులుకూడా తయారవుతున్నాయి.

అత్యవసర పరిస్థితులలో కూడా గృహనిర్మాణానికి ప్రాముఖ్యత వున్నదని ఆయన అన్నారు.

జాయింట్ డైరక్టర్ శ్రీ మహమ్మద్ హబీబుల్లా వందన సమర్పణం చేశారు.

డాంగే సవాలు

(1వ పేజీ తరువాయి)

[illegible] ఉత్తరప్రదేశ్‌లో, గెలిచిన రోజే [illegible] కార్మికులకు [illegible] చేశారు. కాని యీ మూడు [illegible] ఘోరంగా [illegible] అంతకు సంబంధించినవాటినివాటిని చేసేకేరం జరిగాయి.

అత్యవసర పరిస్థితి ప్రకటించక ముందు అక్టోబరులో, కొయ్యగా సాగిన సమ్మెల సంఖ్య నవంబరు డిసెంబరు నెలలో బాగా పడిపోయింది కాని జనవరి నుండి సమ్మెలసంఖ్య హెచ్చటం ప్రారంభించింది. ఈ మూడు నెలలో జరిగిన సమ్మెల సంఖ్యను పరిశీలించిన ప్రతివారికి కార్మికులలో ఉన్న ఆందోళన తప్పక అర్థమవుతుంది.

బొంబాయిలో చేయతలపెట్టిన ఒక రోజు సాధారణ సమ్మెను గురించి అడిగినప్రశ్నకు శ్రీ డాంగే సమాధానం చెబుతూ అది ఇంకా ఒక ప్రతిపాదనమే, ఆ సమ్మె జరగాలన్నా లేకున్నా, అది అంతా కార్మికుల ఇష్టాయిష్టాలపట్ల ఉంటుందని చెప్పారు. సమ్మె అనేది క్రొత్తగా జరిపిన విషయం కాదని, వేరువేరు చోట్ల చాలాకాలంనుండి సమ్మె పోరాటాలు జరుగుతూనే వున్నాయని అన్నారు.

అధిక పన్నులకు, అధికధరలకు వ్యతిరేకంగా ఆందోళన చేయాలన్న [illegible] పార్టీపై సమ్మతి [illegible] పోలీసులను పురికొల్పింది ఇలా ప్రశ్నించారు.

అధికపన్నులు ఎలా ఎదిరించాల్సి వచ్చాయి? బ్లాక్‌మార్కెట్ విరాటం కంగారుగా సాగనివ్వటం ప్రజలపై విపరీతమైన పన్నుల భారాన్ని మోపటం వైనాలు కాంగ్రెసువారు ఎదుర్కొనవలసిన దానికి సహాయపడదుగదా?"

[illegible] హామీలలో సైన్య పరిపాలన [illegible] న్యాయంగా అని అడిగిన ప్రశ్నకు "నాకు కష్టమనిపిస్తే నాకు మాటలివ్వనందువల్ల అప్పుడు ఆందోళన అని చేస్తాను" అని సమాధానమిచ్చారు.

పరిపాలనా విధానం ఉన్నప్పుడు ఏ కోశాయినా పరిపాలన్లో స్థిరత్వం లేకుండా అట్టిపెట్టుకుంది అని చెప్పారు.

పరిపాలనలో హా కి శాస్త్ర కూడా తన పై న్యాయం ఉంచుకున్నదన్న సంకటిని చర్చించలేదు అన్నారు.

దేశం అత్యవసర పరిస్థితిని ఎదుర్కొంటూ ఉండగా వ్యాపారులు, విదేశీ వ్యాపారాన్ని, మార్కెటులను స్వాధీనం చేసుకోవడం సాధ్యమా అని అడిగినప్రశ్నకు ఇలా సమాధానం చెప్పారు. "బ్యాంకులు విదేశీ వ్యాపార రంగాలలో ధనాఢ్యవర్గాలు భారీ మూలధనాన్ని ప్రయోగిస్తున్నాయి. అటువంటప్పుడు వాటిని జాతీయం చేయడం మరింత అవసరం. ఇటువంటి పరిస్థితులలో బ్యాంకులను, విదేశీ వ్యాపారాన్ని జాతీయం చేసి జాతీయ ఆదాయం ప్రభుత్వ ఖజానాకు చేరేట్లు ప్రభుత్వం చేయాలి అని దేశాభివృద్ధికి రక్షణాత్మకంగా తోడ్పడుతుంది.

చట్టా వ్యాపారం

ప్రతి సంవత్సరం ప్రభుత్వానికి రు. 40కోట్లు పన్నుబాకీ నిర్బంధపొదుపు పథకాన్ని గురించి డాంగే ప్రశ్నించి లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ప్రతి సంవత్సరం షేర్ల వ్యాపారానికి పెట్టుబడి పెట్టవలసి ప్రభుత్వానికి ఇవ్వవలసియున్నదా అన్నారు. అనేకంగా సేవలపై పన్నులు భారాన్ని మోపుతుండా ఉంచవచ్చునని చెప్పారు.

ప్రతి సట్టా వ్యాపారానికి పెట్టుబడి పెట్టవలసిందే ఈ కార్పొరేషన్ నిమిత్తం ఖర్చు పెట్టవలసిందా?

డాంగే: ఓకొక్క [illegible] మీద ఇన్సూరెన్స్ కార్పొరేషన్ పెట్టుబడి పెట్టి పోయినంత మాత్రాన [illegible] కారాగారం పెని పనిచేయకుండా ఆగిపోదు.

ఆయన ఇంకా యిలా అన్నారు:

అత్యవసర పరిస్థితిలో ఆర్థిక విధానం అంతా ప్రభుత్వ అజమాయిషీ క్రింద ఉండాలి. ఈ పద్ధతి అందరూ అంగీకరించిందే యుద్ధకాలంలో ఇంగ్లండ్ ఇటువంటి పద్ధతినే అనుసరించింది. కాని భారత ప్రభుత్వం ఆ పద్ధతిని ఎందుకు చేపట్టదు.

చట్టా వ్యాపారం ద్వారా కాని ఎక్కువ నిధులను ప్రోగుచేయవలసి ఉంటే, గుర్రపుపందాల మీద, క్రికెట్ పందాల మీద పెట్టుబడి పెట్టుకోనీయండి. కాని నేను కోరేదల్లా నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోకూడదనే!

ఆయుధాలకోసం అమెరికా వెళ్ళిన భారత ప్రతినిధి వర్గాలు గురించి వాళ్ళను అడగవలసిందని కోరగా శ్రీ డాంగే యిలా అన్నారు.

ఇంతవరకు అధికారయుతమైన ప్రకటన రాలేదు. ఈ విషయంలో ఆ రక్షణమంత్రిత్వశాఖ నుంచి అందుకు సంబంధించిన ఆనేక సమాచారాలు రావటం అయితే దీంతో విషయం లేకుండా ఆయుధాలకోసం విదేశాల తిరుగుతున్నారంటున్నారు. కాని ఎంతవరకు రక్షణ మంత్రి చెప్పలేదు.

మాలవియా రాజీనామాను గురించి ప్రస్తావించినపుడు మాలవియా వామపక్ష వృత్తికి విమానం కల్గవుంటది చెప్పాడు. ప్రశ్నకు ఒకవ్యక్తి అంతటి ప్రాధాన్యత ఉంటుందా?

డాంగే: విధానాలు ఒక వ్యక్తి కాద్దు. అనేకులు కావలసినది అవుతారు. విధానాలను అమలు జరపటం, ఒకే కార్మిక విధానాలను, శిక్షణా విధానాలు, కుందా అనేక అంశాలు. కాని వాటి అమలు జరపడంలో లేదా వుంది.

కమ్యూనిస్టు, ఎ. ఐ. టి. యు. సి. నాయకులను రక్షణ నిబంధనల క్రింద అరెస్టు చేయడానికి కారణం మా యుద్ధవ్యతిరేక భావాలని అనుమానిస్తూ వారిని మాత్రం విడుదల చేయకపోవటం ఎంతవరకు సమంజసమని(?) ఎ. ఐ. టి. యు. సి. తీర్మానిస్తున్నాయి.

బీహారు రాష్ట్రంలో 10 కోట్ల రూపాయల పంచవర్ష ప్రణాళిక ఆమోదం పథకం కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది.

బస్సు రేట్లను 50 శాతం పెంచే సూచన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, జూన్ 15

నడిచిన బస్సు చార్జీలను ఆంధ్ర ప్రదేశ్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ ఎక్కువగా పెంచాలని పరిశీలన జరిపిన ఫలితంగా బస్సు ఛార్జీలను 50 శాతం పెంచే సూచన వచ్చినట్లు తెలుస్తున్నది.

హైదరాబాద్ - సికింద్రాబాద్ సిటీబస్సులలో ప్రయాణం చేస్తున్న ప్రయాణీకులు (6వ. పైసలు) నడిచిన రేట్ల ప్రకారం [illegible] రేట్లు పెంచనున్నారు. 11వ. పైసలను పెంచబోతున్నారు. 12నుండి 16వ. పైసలవరకు టిక్కెట్లు 16వ. పైసలు, 20-25వ పైసల వున్న టిక్కెట్లను 25వ. పైసలు, 28-31వ. పైసల టిక్కెట్లకు 30 పైసలు, 36-37వ. పైసలున్న టిక్కెట్లను 41వ. పైసలు మార్పు చేయబడతాయి 41వ. పైసల టిక్కెట్లు 45వ. పైసలకు పెంచబడతాయి.

జిల్లాలలోని బస్సులకు కనీసచార్జీ టిక్కెట్ రేటు 10వ. పైసలనుండి 25 పైసలకు పెంచుతారు. 4 మైళ్ళ టిక్కెట్లు 6 మైళ్లకు పెంచుతారు.

కర్గాలీ దుర్ఘటనపై విచారణ జరపాలి

కార్మికవర్గాల డిమాండ్

పాట్నా, జూన్ 16

నేషనల్ కోల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ ఆధ్వర్యాన నిర్వహించబడుతున్న కర్గాలీ బొగ్గుగనులలో జూన్ 3న జరిగిన ప్రమాదాలకు కారణం నూతన క్రేడ్ సిబ్బందియేనని కార్మికవర్గాలవారు ఆరోపిస్తున్నారు.

ప్రభుత్వ ఆధ్వర్యాన నడిచే బొగ్గుగనుల్లో ఇలాంటి విస్ఫోటనం ఇదివరలో ఎన్నడూ జరగలేదు. ఇంతవరకు 8 మంది శవాలు దొరికాయి ఇంకా అనేకమంది చనిపోయి ఉండవచ్చునని భావిస్తున్నారు.

ఈ ప్రమాదానికి కారణాలను విచారించి బాధ్యులయిన వారిని శిక్షించాలని కార్మిక వర్గాలు కోరుతున్నాయి.

తిరువూరులో రజక మహాసభ

తిరువూరు, జూన్ 14

కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా రజక సంఘ మహాసభ 9వ తేదీన తిరువూరులో విజయవాడ పట్టణ రజక సంఘ కార్యదర్శి శ్రీ లంకా గోవిందరాజు గారి అధ్యక్షతన జరిగింది. తాలూకాలోని 70 గ్రామాల నుండి 200 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

బరౌనీ కార్మికులపై బాష్పవాయువు ప్రయోగం

బరౌని, జూన్ 15

బరౌనీ నూనెశుద్ధి కర్మాగారానికి చెందిన కంట్రాక్టర్ల వద్ద [illegible] కారణంగా 2000 మంది కార్మికుల సమూహంపై పోలీసులు నేడు బాష్పవాయువు ప్రయోగించారు.

ఇప్పటికే కాంట్రాక్టర్లక్రింద పనిచేస్తున్న కార్మికులలో 150 మందిని పనినుంచి కారణం లేకుండా తొలగించినందుకు నిరసనగా 2000 మంది కార్మికులు అకస్మాత్తుగా సమ్మె ప్రారంభించటంతో ఈ సంఘటన ప్రారంభం అయ్యింది.

కార్మికులంతా [illegible] పోలీస్ సూపరింటెండెంటును, సబ్ డివిజనల్ ఆఫీసర్‌ను చుట్టుముట్టి కదలనీయలేదని పోలీసులు చెబుతున్నారు.

ఆ సమయంలో అక్కడకు వచ్చిన పోలీసులపై రాళ్ళు రువ్వారని, ఒక కానిస్టేబుల్, కొందరు పోలీసులకు దెబ్బలు తగిలాయని అధికారులు చెబుతున్నారు.

రాళ్ళు విసరటంవల్ల తగిలిన దెబ్బలకు 30 మంది పోలీసులకు గాయాలు తగిలాయని కూడా అధికారులు చెబుతున్నారు.

దుమారం

(1వ పేజీ తరువాయి)

సమాచారాన్ని అందించలేదని ఆమె తనతో చెప్పినట్లు కూడా ఎడ్జాన్ చెప్పారు.

సోవియట్ రాయబారి ఖండన

ప్రొఫ్యూమో ఉదంతంతో సోవియట్ యూనియనుకు ఎట్టి సంబంధం లేదని, బ్రిటన్‌లో సోవియట్ రాయబారి అలెక్సాండరు సోల్దటోవ్ నేడు చెప్పారు.

ఆయన స్వదేశానికి పయనమవుతూ విమానాశ్రయంలో పత్రికా విలేకరులడిగిన ప్రశ్నలకు యిలా సమాధానం చెప్పారు:

ఆ విషయం గురించి నన్ను మాస్కోనుంచి ఏమాత్రం అడగలేదు. నేను కేంద్రకమిటీ సమావేశానికి వెళ్తున్నాను.

ఈ ఉదంతంలో ఇవనోవ్ ఉన్నట్లు విషయం గురించి ఆయనన్నదంతా "ఈ విషయంలో ఇవనోవ్ కేమాత్రం సంబంధం లేదు. స్వల్ప విషయానికి పత్రికలు నానా హంగామా చేస్తున్నాయి" అన్నారు.

ప్రొఫ్యూమోవద్దనుండి సైనిక సమాచారాన్ని పొందడానికి ఇవనోవ్ ఏ సందర్భంలోనూ కీలర్‌ను వినియోగించుకోలేదని, ఆమె న్యాయవాదులు ప్రకటన చేశారు. ఇవనోవ్ అడిగినంతగా తనను కోరినట్లు ఆమె ఎవరితోనూ చెప్పలేదని కూడా వారన్నారు.

ఎడ్జాన్ లేఖ, ప్రధాని కార్యాలయానికి నిన్న చేరింది. ఆ లేఖ విషయాన్ని పరిశీలించింది. కాని, అందులో వున్న విషయాల్లో అట్టి విషయం ఏమీ లేదు.

ఎడ్జాన్ నుండి స్కాట్లండుయార్డ్ మార్చి 29న ఒక లేఖ తీసుకొని దానిపై జాగ్రత్తగా దర్యాప్తు చేయడం జరిగిందని, ఇతర విధంగా లభించని సమాచారం ఆ లేఖలో ఏమీ లేదని స్కాట్లండుయార్డ్ అధికారులన్నారు.

మాక్మిలన్ చేసే అత్యవసర మంత్రివర్గాన్ని సమావేశం ఏర్పాటు చేయడాన్ని బట్టి, ఎడ్జాన్ లేఖకు ప్రాముఖ్యమున్నదని రాజకీయవర్గాలు అంటున్నాయి.

మాక్మిలన్ సహమంత్రి హెయిల్‌షామ్ టెలివిజన్ అర్ధరాత్రి ప్రోగ్రాములో [illegible] ప్రధాని [illegible] మంత్రుల్లో [illegible] మంత్రి కూడా వున్నారు.

ప్రొఫ్యూమో ఉదంతంపై రాజీనామా యివ్వడానికి సిద్ధంగా వున్న, ఆరోగ్యశాఖామంత్రి, మాక్మిలన్‌ను బలపరుస్తానని ప్రకటించారు.

ప్రొఫ్యూమో ఉదంతంపై కామన్సు సభలో చర్చ సోమవారం జరుగుతుంది.

ప్రస్తుతంలో ప్రొఫ్యూమో ఉదంతంపై లేచిన దుమారం తగ్గిపోయేసరికి, మంత్రులూ, కన్సర్వేటివ్ పార్టీ ప్రధాన నాయకులూ మాక్మిలన్‌ను బలపరుస్తా కోరుకుంటూ ప్రసంగాలు చేస్తున్నారు.

కన్సర్వేటివ్ పార్టీ సభ్యుడు, అన్నెక్కువ [illegible] బర్మింగ్‌హాములో ఒక ప్రకటనచేస్తూ, మాక్మిలన్ నాయకత్వం, కొనసాగవలెనని ప్రకటించారు.

అధిక పన్నులకు కేరళలో ట్రేడ్ యూనియన్ల అసమ్మతి

జూన్ 27వ తేదీన రాష్ట్రవ్యాపితంగా నిరసన దినోత్సవం జరపడానికి నిర్ణయం

తిరువనంతపురం జూన్ 15

కేరళ శ్యామలు పెరుగుదలకు, రాష్ట్ర కేంద్రప్రభుత్వాల పన్నుల విధానాలకు రాష్ట్రంలో బస్సు ఛార్జీ పెంపుదలకు అసమ్మతిగా జూన్ 27వ తేదీన నిరసన దినోత్సవాన్ని జరపాలని ఎ.ఐ.టి.యు.సి. అనుబంధ సంస్థ అయిన కేరళ ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ నిర్ణయించింది.

ఈ నిర్ణయాన్ని జూన్ 9వ తేదీన ఎర్నాకుళంలో సమావేశమైన ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ సమావేశంలో చేసింది. దానిని నేడిక్కడ ప్రకటించారు.

ప్రజలను అణచివేస్తున్న విపరీతమైన పన్నులను, నిర్బంధపొదుపు పథకాన్ని ఉపసంహరించుకోవాలనీ, ధరలను అదుపులోకి తీసుకురావాలని హెచ్చరించిన బస్సు రేటును ఉపసంహరించుకోవలసిందిగానూ ఈ సమావేశంలో గనుక నిరసనకాలను పెట్టించవలసిందిగా అనుబంధ కార్మిక సంఘాలన్నింటిని ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ కోరింది.

బైకోవస్కీ

(1వ పేజీ తరువాయి)

గాగారిన్ నాయకత్వాన తన కోడక్సీ నాయకు బైకోవస్కీ ఒక పాట, ధా పేరుంగా నడిపారని 'టాస్' ప్రకటించింది. ఆ మంత్రాలయం ఏమిటో వారి పరీక్షిస్తున్నదానికి ఆయన అలా తెలిపారని వివరించింది.

శారీరక పరీక్షలు, హార్ట్ బీట్, అల్ఫా) హార్ట్ బీట్ (ప్రహరణాల్లో భూమిపై వారితో సంభాషణలు భూమి ఉపగ్రహాలు, మాస్కోడిలో, దర్శకుడు ఎదిరించి వద మూలంలా బైకోవస్కీ తో రికార్డు కార్యక్రమం అని 'టాస్' తెలిపింది.

బెర్లిన్‌లో

బెర్లిన్ - [illegible] సోవియట్ విమానంగా ప్రచురించారు సోవియట్ పాటలు, అంతటా బైకోవస్కీని మెచ్చారు.

ఆ తన దేశంలోని వీధులు [illegible] ఇంకా ఆయనక సమాచారాలు వినిపించారు.

'హోమోసాపియన్స్' అని ఆయన తన వారి, సోవియట్ మాటలు ఈ విధంగా బెర్లిన్‌లో మానవుడు ఇవాళ కాలుగోపారి.

బైకోవస్కీ, "హోస్టాక్-5" లోనికి తన గదిలో, తన పనులు చేస్తూ ప్రశాంతంగానూ, నవ్వుతూనూ కనిపించారని మాస్కో రేడియో తెలిపింది.

భూమికి 110-147 మైళ్ళ ఎత్తున ఆయన పయనిస్తున్నారు. మాస్కో రోవస్టీ మార్గంలో విద్యుత్ వ్యవస్థలో దృష్టి అవసరమయ్యే నిర్దేశనలు వచ్చేదం బైకోవస్కీ రోదసీ మార్గం దేశాలలో ఎటువంటి 'టాస్' నివేదిక తెలిపింది.

గాత్రి ఆయన ఏడు గంటల నిద్ర పోయారు దీని ఈ వేళ ఉదయం ఏడు గంటలకు లేచారు.

అన్వేషణ సమయంలో ఆయనలో జరిగిన ఒక సంభాషణ భాగాలను మాస్కో రేడియో ప్రసారం చేసింది.

"సుఖంగా భోజనం చేశాను" అని బైకోవస్కీ అన్నారు. తర్వాత రోదసీ నుంచి 'శుభ దినం' అని అన్నారు.

ఈ కేక వినగానే నవ్వుతూ అదికారులు బైకోవస్కీ కొన్నిగంటల వ్యా[illegible] చేశారు.

ఈ వేళ భూప్రదక్షిణ చేస్తూ ఆయన సోవియట్ నగరాల ప్రజలకూ, సైనికులకూ, విస్తృత ఉత్పత్తిప్రజలకి, కళాకారులకు, శాస్త్రజ్ఞులకు [illegible] తన శుభాకాంక్షలు అందజేశారు.

నిన్న భూమి చుట్టూ తిరుగుతున్న బైకోవస్కీ నుంచి మొదటి సందేశాలు తెలిపి టెలిపథిక్ సమాచారాల గురించి ప్రతికలు ప్రకటించాయి.

శ్రీ చమన్‌లాల్ అభినందనలు

వాస్తోక్-5 నా రోదసిలోకి ప్రయోగించిన రోదసీ యాత్రికుని పార్లమెంటు సభ్యుడు శ్రీ దివాన్ చమన్‌లాల్, రోదసీ యాత్రికుడు బైకోవస్కీ ధైర్యాన్ని ప్రశంసించారని టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

ఆయన ఇంకా యిలా అన్నారు:

ఈ ప్రమాదకర విజయం ప్రపంచ శాంతి ప్రయత్నాలలో భాగం, ఈరోజు ఆ రోజు అన కుండా పరిశ్రమ మహోత్సవానికి ప్రతినిధి అయిన ఈ సాహస రోదసీ యాత్రికునికి ఇదే నా హృదయపూర్వక అభినందనలు.

ఈ యాత్రకు ముందు ఆయన మానవజాతి, పార్లమెంట్ ప్రతినిధి, విజ్ఞాన సర్వస్వము ఆయన ప్రశంసించారు.

పార్వతీపురం తాలూకాలో జప్తులు

◆◆◆

చట్టవిరుద్ధంగా రైతుల వ్యవసాయ పరికరాలు, ఎద్దులు, పోతుల స్వాధీనం

పార్వతీపురం, జూన్ 14

తకావి అప్పులచట్టానికి విరుద్ధంగా వ్యవసాయానికి పనికి వచ్చే బండి, పోతులు, ఎద్దులు, పతనాలు, తిండి ధాన్యం మొదలగువాటిని కూడా శ్రీకాకుళంజిల్లా పార్వతీపురం తాలూకాలో రెవిన్యూ అధికారులు జప్తులు చేశారు.

శ్రీకాకుళం జిల్లా పార్వతీపురం తాలూకాలో, కిస్తు వసూలులో రెవిన్యూ పుద్యోగులు, నోటీసు యివ్వకుండా, అప్పు చెల్లించడానికి అస్తులను కూడా జప్తు చేస్తున్నారు. వేలంపాడ చేస్తామని, రైతులను భయపెట్టుటకు గామా, జామీను దార్లనుగాని, హామీదార్లనుగాని, నోటీసులు యివ్వటం లేదు.

పార్వతీపురంతాలూకా చినకొండ గ్రామంలో గ్రామమునసబు రెవిన్యూ ఇన్స్‌పెక్టరు ఈ క్రింది విధంగా రైతుల నాగలి గిన్నెలు, దుంతి, బండి, పోతులు, ధాన్యం, బట్టానికి విరుద్ధంగా జప్తుచేశారు.

కరణాలపాలెంలో, సెక్షన్ 60ప్రకారం బండి, పోతులు, విత్తనాలు, తిండికి ధాన్యం వగైరాలు, జప్తుచేయ్యరాదు. రైతులు, గ్రామపంచాయితీ అధ్యక్షుడు ఉపాధ్యక్షులు, తాలూకా కమ్యూనిస్టునాయకులు శ్రీ ఎ. వెలపంగొట్ల శిల్పి తహశీలుదారుతో, జాయిదా యిప్పించమని, కోంగా, చాలా అవమానంగా మాట్లాడారు, అప్పుడు ఆర్. డి. ఓ.ను కలుసుకొని చెప్పగా దాని సావధానంగావిని ప్రస్తుతం 1 వంతు కట్టవలెనని చెప్పి మిగతా మొత్తంపై వాయిదా యిదాను రు 1-00 కి 1. 0-25 లు వడ్డీకి డబ్బు తెచ్చి రైతులు చెల్లించారు.

జప్తుల వివరం:

దుంగరవల్ల అప్పల్నాయుడు: బండి యీరా లక్ష్మినాయుడు 8 గిన్నెలు 8 బిందెలు. యీరా పతి నాయుడు బండి యీరా వెంకటనాయుడు, బిందె, యీరా ఎరకనాయుడు రేడియో 2, యీరా రామినాయుడు బండి, యీరా లక్ష్మనాయుడు బండి, యీరా అప్పలస్వామినాయుడు - ఆపు పెయ్య, యీరా సామినాయుడు 1 బిందె గిన్నెలు, యీరా సామినాయుడు బిందె యీరా రామనాయుడు ఆవు, యీరా పత్తినాయుడు బండి, వి. హెచ్. వి. లక్ష్మనాయుడు 1 గిన్నె 1 బిందె, వి. జగన్నాథనాయుడు 1 బండి, యీరా పెద అప్పల్నాయుడు 1 బండి, గుల్ల రామినాయుడు 1 బండి, యీరా తమ్మినాయుడు 1 బండి, యీరా రఘునాయుడు ధాన్యం గాదె, ఎప్పల రామినాయుడు 1 బండి, చానరి అప్పలనాయుడు, బండి చింతల రామినాయుడు, బండి ఇంకా మరి ఎదిరుండి తాలూకా దళారులు జప్తులు చేశారు.

రావలిపండ నుండి ఎ. ఓ. టి. ఎం. కే "శాస్త్ర, మాతాలు" అనే ఉద్యమ పత్రికను ఏప్రిల్ 15 నుంచి భారత ప్రభుత్వం నిషేధించింది.

అస్సాం ఆహార పరిస్థితి

ఆందోళన వెలిబుచ్చుతూ రాష్ట్రకాంగ్రెస్ తీర్మానం

గౌహతి, జూన్ 15

అస్సాంరాష్ట్రంలో వుండే ఆహార నిల్వలను పెంచవలసినదిగా కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ, అస్సాం ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ నేడొక తీర్మానం చేసింది. నాగాలాండు, నీఫా, మణిపూర్, త్రిపుర ప్రాంతాల అవసరాల దృష్ట్యా ఈ నిలవలను పెంచడం చాల ముఖ్యమని వారన్నారు.

ఈ రాష్ట్రంలోవున్న నిలవల ఆందోళనకరంగా వున్నాయని వారు తీర్మానంలో స్పష్టపరిచారు.

బకింగ్‌హాం బట్టల మిల్లుల మూసివేత

కార్మికులు పని మానారనే సాకుతో

మద్రాసు, జూన్ 15

మద్రాసులోని బకింగ్‌హాం, కర్నాటిక్ మిల్లుయాజమాన్యాలను మూసివేస్తున్నట్లు నేడు మేనేజిమెంటు ప్రకటించింది. తిరిగి తర్వాత ప్రకటన చేసేవరకు ఫ్యాక్టరీలు మూసివేసి ఉంటాయని ఆ ప్రకటనలో ఉంది.

ఈ ఫ్యాక్టరీలోని స్పిన్నింగ్ విభాగంలో పనిచేసే కార్మికులు జూన్ 11వ తేదీ నుంచి ఎటువంటి నోటీస్ లేకుండా పని మానివేసినందున ఫ్యాక్టరీ మూసివేస్తున్నామని మేనేజిమెంట్ ప్రకటించింది.

ఈ ప్రకటన వెలువడటంతో యూనియను కార్మికుల మైనారిటీ ప్రారంభించారు.

ఆ యూనియను నాయకులు పరిస్థితి ఒకరి ప్రతినిధులతో మాట్లాడుతూ కార్మికులు తమ ఉద్యమం గురించి వారి బాధలు ఇంతవరకు తమ దృష్టికి తీసుకురాలేదని అన్నారు.

మాక్యాపురం రజక సంఘం

మాక్యాపురం, జూన్ 12

జూన్ 6వ తేదీన మాక్యాపురంలో రజక సంఘ సర్వసభ్య సమావేశం శ్రీ డా. సుబ్రహ్మణ్యశాస్త్రి అధ్యక్షతన జరిగింది. శ్రీ [illegible] అధ్యక్షుడుగా, [illegible] కార్యదర్శిగా ఎన్నుకొన్నారు.

తిర్మానాలు: సన్నరోడ్డుకి సంబంధించి, దిమ్మ తీసిన తీర్మానాలు చేశారు.

బట్టలు ఉతుకుటకు రేవులు, బట్టలు ఆరవేసుకొనుటకు స్థలము వదలి ప్రభుత్వము మానివ్వాలి.

బట్టలు వస్త్రాలు, ఉప్పు గడ్డిక ఉనికిలకు కాన్ముటను చిన్న పేయిడి యివ్వాలి.

రజకులు పిల్లలను ఉచితంగా చదువుకొనుటకు సౌకర్యము చేయాలి.

రజకవృత్తి [illegible] ప్రభుత్వము ఆదుకొనాలి.

ఈ వారం ధరల సమీక్ష

విజయవాడ, జూన్ 14

విజయవాడ మార్కెటింగ్ ఆఫీసరు శేడంద చేసిన 14-6-63 తో అంతమయ్యే వారములోని వార ధరల సమీక్ష ఒక క్వింటాల్ ధరలు (ఒక క్వింటాల్ అనగా 100 కిలోగ్రాములు లేదా 220½ పౌన్లు).

వాతావరణం: ఈ వారం 10" వాన కురిసినది.

మార్కెట్టు దిగుమతులు: భీమవరం మార్కెట్టుకు (కిందటి వారపు నిల్వలు, ఈ వారపు దిగుమతులలో సహా ఉన్న 47,990 క్వింటాళ్ళ బియ్యంలో ఈ వారం 650 క్వింటాళ్ళ బియ్యం ఖర్చు కాగా వారాంతమునకు 41,490 క్వింటాళ్ళ బియ్యం మిగిలియున్నవి.

కాకినాడ మార్కెట్టుకు (కిందటి వారపు నిల్వలు, ఈ వారపు దిగుమతులతో సహా ఉన్న 14,601 క్వింటాళ్ళ బియ్యంలో ఈ వారం 6250 క్వింటాళ్ళ బియ్యం ఖర్చు కాగా వారాంతమునకు 8351 క్వింటాళ్ళ బియ్యం మిగిలియున్నవి.

రేపల్లె మార్కెట్టుకు (కిందటి వారపు నిల్వలు, ఈ వారపు దిగుమతులు సహా ఉన్న 6292 క్వింటాళ్ళ బియ్యంలో ఈ వారం 1655 క్వింటాళ్ళ బియ్యం ఖర్చు కాగా వారాంతమునకు 4637 క్వింటాళ్ళ బియ్యం మిగిలియున్నవి.

గుంటూరు మార్కెట్టుకు (కిందటి వారపు నిల్వలు ఈ వారపు దిగుమతులలో సహా ఉన్న 8383 క్వింటాళ్ళ బియ్యం, 3542 క్వింటాళ్ళ అపరాలు, 820 క్వింటాళ్ళ మిర్చి, 710 క్వింటాళ్ళ నెయ్యి, 88 క్వింటాళ్ళ వేరుశనగ కాయలలో ఈ వారం 1160 క్వింటాళ్ళ బియ్యం, 890 క్వింటాళ్ళ అపరాలు, 610 క్వింటాళ్ళ మిర్చి, 510 క్వింటాళ్ళ నెయ్యి, 18 క్వింటాళ్ళ వేరుశనగ కాయలు ఖర్చు కాగా వారాంతమునకు 7528 క్వింటాళ్ళ బియ్యం, 812 క్వింటాళ్ళ అపరాలు, 210 క్వింటాల్ మిర్చి, 200 క్వింటాళ్ళ నెయ్యి మిగిలియున్నవి.

పార్వతీపురం మార్కెట్టుకు (కిందటి వారపు నిల్వలు, ఈ వారపు దిగుమతులతో సహా ఉన్న 110 క్వింటాళ్ళ బియ్యంలో ఈ వారం 75 క్వింటాళ్ళ బియ్యం ఖర్చు కాగా వారాంతమునకు 85 క్వింటాళ్ళ బియ్యం మిగిలియున్నవి.

ద్వారపూడి మార్కెట్టుకు (కిందటి వారపు నిల్వలు, ఈ వారపు దిగుమతులతో సహా ఉన్న 2975 క్వింటాళ్ళ బియ్యంలో ఈ వారం 2301 క్వింటాళ్ళ బియ్యం ఖర్చు కాగా వారాంతమునకు 674 క్వింటాళ్ళ బియ్యం మిగిలియున్నవి.

తెనాలి మార్కెట్టుకు (కిందటి వారపు నిల్వలు, ఈ వారపు దిగుమతులతో సహా ఉన్న 14,270 క్వింటాళ్ళ బియ్యంలో ఈ వారం 2850 క్వింటాళ్ళ బియ్యం ఖర్చు కాగా, వారాంతమునకు 11,420 క్వింటాళ్ళ బియ్యం మిగిలియున్నవి.

నెల్లూరు మార్కెట్టుకు (కిందటి వారపు నిల్వలు, ఈ వారపు దిగుమతులతో సహా ఉన్న 8000 క్వింటాళ్ళ బియ్యంలో ఈ వారం 1650 క్వింటాళ్ళ బియ్యం ఖర్చు కాగా వారాంతమునకు 1850 క్వింటాళ్ళ బియ్యం మిగిలియున్నవి.

విజయవాడ మార్కెట్టుకు (కిందటి వారపు నిల్వలు ఈ వారపు దిగుమతులతో సహా వున్న రు 1,16 900 క్వింటాళ్ళ బియ్యం, 17 400 క్వింటాళ్ళ కందులు, 29 800 క్వింటాళ్ళ మినుములు, రు 14,125 క్వింటాళ్ళ పెసలు, రు 12,030 క్వింటాళ్ళ శనగలలో, ఈ వారం 84,450 క్వింటాళ్ళ బియ్యం, 7,950 క్వింటాళ్ళ కందులు, 11,800 క్వింటాళ్ళ మినుములు, 7000 క్వింటాళ్ళ పెసలు, 6 300 క్వింటాళ్ళ శనగలు ఖర్చు కాగా వారాంతమునకు 32 450 క్వింటాళ్ళ బియ్యం 9,450 క్వింటాళ్ళ కందులు, 8000 క్వింటాళ్ళ మినుములు, 1125 క్వింటాళ్ళ పెసలు 5780 క్వింటాళ్ళ శనగలు మిగిలియున్నవి.

మార్కెట్టు ధరల పరిశీలన:

ధాన్యం మొదటిరకం: విజయవాడలో రు. 1.00 గుంటూరులో రు 1.84 చిత్తూరులో 4.66 తాడేపల్లిగూడెంలో రు. 1.83 కాకినాడలో రు. 8 29 పాలకొల్లులో రు. 8.34 నిడదవోలులో రు. 1.32 పెరిగినది.

రెండవరకం: విజయవాడలో రు 1-25 చిత్తూరులో రు. 1-38 తాడేపల్లిగూడెంలో రు. 1-81 కాకినాడలో రు. 1.40 పాలకొల్లులో రు. 8.34 ఏలూరులో 1-82 భీమవరంలో రు. 1-82 నర్సాపురంలో 1-00 నిడదవోలులో రు. 1-31 బందరులో రు 1-16 పెరిగినది.

మిలబియ్యం: విజయవాడలో రు5.00, గుంటూరులో రు 4-03, నెల్లూరులో రు 1-00, తాడేపల్లిగూడెంలో రు 2.70, కాకినాడలో రు1 00, పాలకొల్లులో రు 4.00, భీమవరంలో రు 2.03 నర్సాపురంలో రు 8.00, బందరులో రు 1-85 పెరిగినది.

రెండవరకం: విజయవాడలో రు 4.80, గుంటూరులో రు 2.03, తాడేపల్లిగూడెంలో రు 2-03, పార్వతీపురంలో రు 2, గుడివాడలో రు 2, పాలకొల్లులో రు 2.61, భీమవరంలో రు 1-8, నర్సాపురంలో రు 2, నిడదవోలులో రు 2 05, బందరులో రు 2.03 పెరిగినది.

వార - మొదటిరకం: విజయనగరంలో రు 2.01 తగ్గినది. రెండవరకం: ఆముదాలవలసలో రు 1-81 పెరిగినది. మూడవరకం: ఆముదాలవలసలో రు 1-83 పెరిగినది.

[illegible]: విజయవాడలో రు 1.00 అనంతపురంలో రు 1-00, నర్సారావుపేటలో 1 80, తెనాలిలో రు 2.00 పెరిగినది. పప్పు: విజయవాడలో రు 8-00 అనంతపురంలో రు 1.66 పెరిగినది. నంద్యాలలో రు 2.50 విజయనగరంలో రు 1-81 ఆముదాలవలసలో రు 1.33 తగ్గినది.

[illegible]: విజయవాడలో రు. 8.50 గుంటూరులో రు 2 లు నంద్యాలలో రు. 1 అనంతపురంలో రు 2.50 ఆముదాలవలసలో రు4-41 తెనాలిలో రు. 2.00 తగ్గినది.

అపరాలు: కందులు: విజయవాడలో రు. 1.00 పార్వతీపురంలో రు. 1-11 పెరిగినది రాజమండ్రిలో రు. 1 తగ్గినది.

మినుములు: విశాఖపట్నంలో రు. 1.14 పెరిగింది.

పెసలు: పార్వతీపురంలో రు. 1-14 పెరిగినది విజయవాడలో రు. 1 గుంటూరులో రు. 1 ఆముదాలవలసలో రు. 1-06 తగ్గినది.

శనగలు: గుంటూరులో రు. 2 రాజమండ్రిలో రు. 1.00 పార్వతీపురంలో రు. 1-72 తగ్గినది.

జీడిపప్పు: అమెరికన్: వేటపాలెంలో రు. 30 లు తగ్గినది. ముక్కలు: [illegible] రు. 1.40 పెరిగినది.

పసుపు: కడపలో రు. 1-50 తగ్గినది.

పచ్చిమిర్చి: లావు: ఏలూరులో రు. 7-00 పెరిగినది. విజయవాడలో రు. 15-00 తగ్గినది. సన్నం విజయవాడలో రు. 18 తగ్గినది.

బెల్లం - మొదటిరకం: అనకాపల్లిలో రు 10-60, హిందుపురంలో రు 9-00, చిత్తూరులో రు 4-50 పెరిగినది.

రెండవరకం: అనకాపల్లిలో రు 4-50, హిందుపురంలో రు 8.00, చిత్తూరులో రు 5-66 పెరిగినది.

మూడవరకం: అనకాపల్లిలో రు 12-50, హిందుపురంలో రు 12-00, చిత్తూరులో రు 5-67 పెరిగినది.

పొగాకు: విజయవాడలో రు 1.00 పెరిగినది.

నిమ్మపండ్లు: విజయవాడలో రు 2.00 తగ్గినది.

పత్తి: గుంటూరులో రు 1.40 పెరిగినది.

ఉల్లిపాయలు బళ్ళారి: తాడేపల్లిగూడెంలో హిందుపురంలో రు 5, కడపలో రు 2 2 పెరిగినది. నాటు: తాడేపల్లిగూడెంలో రు 2.00 పెరిగినది, హిందుపురంలో రు 2-50 తగ్గినది.

నూనెలు: పచ్చి అనంతపురంలో రు 1-00 నర్సారావుపేటలో రు 1-00 పెరిగినది.

నెయ్యి: గుంటూరులో పల్నాడులో కేశవాపురం రు 1.00 తగ్గినది.

మిర్చి 1 రకం గుంటూరులో రు 2.00 పెరిగినది.

2 2 రకం: గుంటూరులో రు 15 పెరిగినది.

కొబ్బరికాయలు కొత్తవి: పాలకొల్లులో రు 10 పెరిగినది. విజయవాడలో రు 15 తగ్గినది.

పాతవి: పాలకొల్లులో రు 5 పెరిగినది విజయవాడలో రు 4.00 తగ్గినది.

నెహ్రూ ప్రభుత్వం రాజీనామా ఇవ్వాలట

పి. యస్. పి. తీర్మానానికి సోషలిస్టు పార్టీ మద్దతు

బొంబాయి, జూన్ 15

నెహ్రూ ప్రభుత్వం రాజీనామా ఇవ్వాలని ప్రజాసోషలిస్టు పార్టీ చేసిన తీర్మానానికి సోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం తన పూర్తి మద్దతు తెలియబుచ్చింది.

నేటి సమావేశంలో చేసిన ఒక తీర్మానంలో సోషలిస్టు పార్టీ కార్యవర్గం వచ్చే పార్లమెంటు సమావేశంలో అవిశ్వాస తీర్మానం పెట్టడమే సరియైన మార్గమని తెలియజేశారు.

పి. యస్. పి. [illegible] పి. యస్. పి. సోషలిస్టు పార్టీల కలయిక వలన ఏర్పడే ప్రత్యేక లాభమేమీ వుండదని మరొక తీర్మానంలో అన్నారు.

హైదరాబాదు, జూన్ 16

ప్రణాళికా సంఘంచే నియమించబడిన మద్యపాన నిషేధ పరిశీలక బృందం ఆంధ్రప్రదేశ్ పర్యటన వాయిదా పడింది. మొదట వారి పర్యటన ఈ నెల 17వ తేదీన ప్రారంభమవుతుందని ప్రకటించారు. (పి.టి.)

సీలేరు కార్మికుల ఘన విజయం

కార్మికుల ప్రధానమైన కోర్కెలకు అధికారుల సమ్మతి

విశాఖపట్నం, జూన్ 14

సీలేరు విద్యుచ్ఛక్తి కార్మికులు తమ న్యాయమైన కోర్కెలకై సాగించిన పోరాటంలో ఘనవిజయం సాధించారు.

ఆంధ్రప్రదేశ్ ఎలెక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ ప్రాంతీయ అధ్యక్షుడు శ్రీ దన్నపల్లి రామారాయ యిమన్య సీలేరులో అప్పర్ ప్రాజెక్టులోని ఈ కోర్కెల సాధనకై నిరాహారవ్రతం చేసిన సంగతి మా పాఠకులకు తెలుసు. ఈ క్రింద తెల్పిన అంశాలు ప్రాజెక్టు సూపరింటెండింగ్ ఇంజనీరుచే అంగీకరించబడిన పిమ్మట నిరాహారవ్రతం విరమించారు.

1. వర్షాలు ప్రారంభం కావడానికి ముందుగానే 200 కార్మిక కుటుంబాలకు నివాసవసతి కల్పించబడుతుంది.
2. కార్మికుల వినియోగానికి నీరు లారీలద్వారా సప్లయి చేయబడుతుంది.
3. కార్మికులకు విధించే జరిమానాలను సంక్షేమనిధిగా ఏర్పాటు చేస్తారు.
4. పులుల భయం వుండే ప్రాంతాల్లో వీధి విద్యుద్దీపాలు వేయబడతాయి.
5. ఎన్. యం. ఆర్. కార్మికులు పనులనుండి వెళ్ళిపోయి తిరిగి చేరడంలో ముందు నెలరోజుల ఖాళీ వున్నా అంగీకరించబడుతుంది. లోగడ 15 రోజుల వ్యవధిలోపు అయితేనే తిరిగి పనిలోకి చేర్చుకొనేవారు.
6. ఎన్. యం. ఆర్. పనివారినుండి సీనియారిటీ ప్రకారంగా వర్క్ ఛార్జ్డ్ సర్వీసులోనికి తీసుకొనుటకు అంగీకారం. సీనియారిటీ సర్కిల్ అంతటి పైనా లెక్కకట్టబడుతుంది. సీలేరు ప్రాజెక్టు అంతా ఒకే సర్కిల్.
7. వర్క్ ఛార్జ్డ్ సర్వీసునుండి కన్‌స్ట్రక్షన్ సబార్డినేట్ సర్వీస్ లోనికి పనివారిని తీసుకొను (మరింత పదోన్నతి కలిగించడానికి యీ వ్యవస్థ తోడ్పడుతుంది.) టకు వీలుగా ఉద్యోగాలు సృష్టించాలని ఛీఫ్ ఇంజనీర్ (సివిల్)కు సూపరింటెండింగ్ ఇంజనీర్ సిఫారసు చేయుటకు ఉత్తర్వులు రాగానే అమలు జరుపుటకు అంగీకారం.
8. యధారకం మోటార్ బండ్లపై డ్రైవర్లకు బేసిక్ జీతంగా రూ 60/- కనీసం వుండాలని అంగీకరించబడింది.

విద్యుచ్ఛక్తి పనివారల సంఘం విశాఖ (బ్రాంచి కార్యదర్శి) శ్రీ బాల్లగారు నిన్న వుదయం సీలేరు నుండి తిరిగివచ్చి, జిల్లా కలెక్టరుగారిని కలుసుకొని జిల్లాధికారి ఈ 13వ తేదీన సమావేశమై జిల్లాలో కూలి రేటు హెచ్చుల కేటుగు చేసిన సవరణ సీలేరు ప్రాంతాలలో అమలు జరపాలని కోరారు. సీలేరు ప్రాంతాలలో ప్రాజెక్టు నిర్మాణంలో వున్న కార్మికుల పని పరిస్థితుల ప్రత్యేక లక్షణాలవల్ల వారికి వర్తింపచేయుటకు వీలుకాదని, సీలేరు కార్మికులకు వేరే రేట్లు నిర్ణయించాల్సి వుంటుందని వారు చెప్పారు. కలెక్టర్ గారు సీలేరు పరిస్థితుల పరిశీలనకై స్వయంగా వెళ్తారని అన్నారని కూడా తెలుస్తోంది.

అదేవిధంగా, కొండలమధ్య పట్నాలకు దూరంగా వుండి కొండా ప్రదేశంలో పట్నాల మీద ఆహారపదార్థాలకోసం 4000 కార్మికులు నివసిస్తోన్న సీలేరు ప్రాజెక్టులో అవసరమైన సరుకుల కొరతతీర్చుటకు కలెక్టర్ గారి దృష్టికి తేగా, రేటును సమీక్షించారు.

సహకార పంచదార మిల్లులు

పరిశీలన నిమిత్తం అంచనాల సంఘ సమావేశం

హైదరాబాద్, జూన్ 15

సహకార పంచదార మిల్లులపై బడ్జెటు అంచనాలను గురించి ఇంకా పరిశీలించడానికి ఎస్టిమేట్స్ కమిటీ? పాత్రం తీసుకొనే నిమిత్తత అంచనాల సంఘం హైదరాబాదులో జూన్ 25, 26 తేదీలలో సమావేశమవుతుంది. అటుపైన సహకార పంచదార ఫ్యాక్టరీలను నిర్మించే ఆముదాలవలస, ఏటికొప్పాక, పాలకొల్లులకు వెళ్ళి సమావేశమవుతుంది. ఆముదాలవలసలో జూన్ 30వ తేదీన, ఏటికొప్పాకలో జూన్ 23వ తేదీన, పాలకొల్లులో జూలై 2వ తేదీన సమావేశం జరుగుతుంది. (పి. టి.)

జానకంపేట పంచదార మిల్లు

ఈ అక్టోబరులో ఉత్పత్తి ప్రారంభిస్తుందట

హైదరాబాద్, జూన్ 15

నిజామాబాదుజిల్లా జానకంపేట సహకార పంచదార ఫ్యాక్టరీలో 1963 అక్టోబరు నాటికి ఉత్పత్తి ప్రారంభమవుతుంది ఇందుకు సంబంధించిన ఏర్పాటులన్నీ పూర్తి కావచ్చినవి.

ఈ ఫ్యాక్టరీలో రోజుకు ఒక వెయ్యిటన్నుల చెరకును తీస్తారు. వందటనుల పంచదార తయారవుతుంది. మొత్తం రు.ఒకకోటి 84 లక్షల పెట్టుబడితో ఈ ఫ్యాక్టరీ ప్రారంభించబడుతుంది. వెయ్యిమందికి ఉద్యోగాలు లభిస్తాయి.

జార్ఖండ్ పార్టీ కోర్కెలకు కాంగ్రెస్ సమ్మతి

రాంచి జూన్ 15

కాంగ్రెస్‌తో కలిసిపోవడానికి జార్ఖండ్ పార్టీ అంగీకరించినట్లయితే, పరస్పరం ఒప్పుకొన్న కొన్ని ఆపోహల? దానికి కాంగ్రెస్ అధిష్టానవర్గం అంగీకరించినట్లు జార్ఖండ్ పార్టీ నాయకుడు శ్రీ జయపాల్ సింగ్ (యం. పి) వేసిన? తమ పార్టీ సమావేశంలో అన్నట్లు తెలుస్తున్నది.

కాంగ్రెస్ పార్టీలోను ప్రభుత్వంలో జార్ఖండు పార్టీకి అన్ని స్థాయిలలోను ఉచితమైన స్థానం ఇవ్వడానికి కాంగ్రెసు అంగీకరించినట్లు ఆయన చెప్పారు.

తెలంగాణాకు వున్నట్లు చోటానాగపూర్ కు ఒక ప్రత్యేక అభివృద్ధి సంస్థ ఏర్పాటు చేయబడతారని ఆయన అన్నారు.

జార్ఖండు పార్టీ సమావేశం ఇంకా పూర్తికాలేదు.

శ్రీ జయపాల్ సింగ్ కాంగ్రెసులో కలిసిపోవాలని గట్టిగా వాదిస్తున్నారు.

న్యూస్ పేపరు సొసైటీకి కొత్త అధ్యక్షుడు

శ్రీ ఎ. కె. సర్కార్ ఎన్నిక

న్యూఢిల్లీ, జూన్ 15

ఇండియన్, అండ్ ఈస్టర్న్ న్యూస్ పేపరు సొసైటీ, 1963-64 వ సంవత్సరానికి అధ్యక్షునిగా శ్రీ ఎ. కె. సర్కార్ శనివారం జరిగిన వార్షిక సమావేశంలో ఎన్నుకోబడ్డారు. శ్రీ సర్కార్ ఆనంద్ బజార్ పత్రిక పని చేస్తున్నారు.

కులకత్తా "యుగాంతర్" పత్రికకు చెందిన శ్రీ కె. యం. భట్టాచార్య, హిందూస్థాన్ టైమ్సుకు చెందిన శ్రీ జి. యన్. సాహి, శ్రీ కె. యం. దిసాగార్ గాలు ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

సోవియట్ ప్రతినిధి చెప్పారు.

అణు ప్రయోగాల నిషేధానికి సోవియట్ యూనియన్ చేసిన ప్రతిపాదనలను పాశ్చాత్య దేశాలు పురస్కరించుకొనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. విదేశ భూభాగాల్లో స్థావరాల రద్దూ, అంతర్జాతీయ స్థావరాలా, నాటో, వార్సా దేశాలమధ్య నిర్యుద్ధ సంధి ఇవన్నీ సోవియట్ ప్రతిపాదనల్లో వున్నాయి.

ప్రచ్ఛన్నయుద్ధం తొలగింపుకు రష్యా సహకారం

సోవియట్ ప్రతినిధి ప్రకటన

జెనీవా, జూన్ 15

ప్రచ్ఛన్న యుద్ధాన్ని అంతం చేయడానికి, అధ్యక్షుడు కెనెడీ చేసిన విజ్ఞప్తిని సోవియట్ రష్యా బలపరుస్తున్నది, కాని నిరాయుధీకరణ సంప్రతింపులలో పాశ్చాత్య దేశాల వైఖరి అందుకు భిన్నంగా వుందని, సోవియట్ నిరాయుధీకరణ ప్రతినిధి సిమ్యోన్ త్సరాప్కిన్ నేడు చెప్పారు.

కెన్నెడీ విజ్ఞప్తికి మంచి ఫలితం వున్నట్లు అంతర్జాతీయ ఉద్రిక్తతకు లభిస్తుందని ఆయన అన్నారు.

కెన్నెడీ విజ్ఞప్తి అంతర్జాతీయ సంబంధాలను మెరుగుపరచడానికి నిరాయుధీకరణ కృషిపై ప్రభావం కలిగిస్తుందని ఆశ కల్గిస్తోందని సోవియట్ ప్రతినిధి అన్నారు.

అంతర్జాతీయ ఉద్రిక్తతను తగ్గించడానికి సోవియట్ యూనియన్ ఇచ్చే సంపూర్ణ సహకారం పైగా, బలం పైగా ఆధారపడవచ్చునని

సిద్దిపేట తాలూకాలో సిమెంటు దొరకని స్థితి

సిద్దిపేట, జూన్ 14

మెదక్ జిల్లా సిద్దిపేటలో సిమెంటు దొరకడంలేదు. బ్లాక్ మార్కెట్టులో రు 15-50 బస్తా చొప్పున అమ్ముతున్నది.

అనేకమంది సిమెంటు కొరకు దరఖాస్తులు పెట్టుకున్నారు. కాని అవసరమున్నవారికి దొరకటం కష్టంగా వున్నది. సిమెంటు కొరతవల్ల కొంతమంది పనులు ఆపుచేసుకుంటున్నారు. కొందరు బ్లాక్ మార్కెట్టులో చెప్పినంత ధరకు తీసుకొని పనులు గడుపుకుంటున్నారు.

మిట్టపల్లి గ్రామస్తురాలు ఎ. రాజమ్మ 20 బస్తాలకు దరఖాస్తు యిచ్చింది ఈ సిమెంటు నర్సిడి బావులకు, కరంటు మోటార్ల కొండీలను రోగకు కావాల్సి తెలిపి ఆమె రెండు మాసాల నుండి ఆర్. డి. వో. తహశీలు ఆఫీసుల చుట్టు తిరిగింది.

ఈ మధ్య యిచ్చిన వారికి అందరికి ఇచ్చారు. ముఖ్యంగా మునిం శ్రీ రెడ్డి యిచ్చారు. హిందువులకే ఆఫీసులోకి రానివ్వక పోవటంతో పల కలహాలు ప్రవేశించబడ్డాయి. దీంతో గ్రామాల్లో పెద్ద ఆందోళన జరుగుతోంది.

రాజమ్మ తహశీలుదారు వద్దకు పోయి తనకు సిమెంటు ఇవ్వక రెండు మాసాల నుండి యెందుకు యిబ్బంది పెట్టుతున్నారని అడుగగా ఆమెను అసభ్యంగా తిట్టుచు ఆఫీసు నుండి వెళ్ళగొట్టించారు. పనిపైన ఆమె పున్నవారితోకాక్షలేక దరఖాస్తులు ఇచ్చుచున్నది.

ఆంధ్ర విశ్వవిద్యాలయం పరీక్షా ఫలితాలు

వాల్తేరు, జూన్ 15

ఆంధ్ర విశ్వవిద్యాలయం 1963 మార్చి ఏప్రిల్ నెలలో నిర్వహించిన క్రింది పరీక్షల్లో ఉత్తీర్ణులయిన అభ్యర్థుల నంబర్లు.

బి. ఏ. (ఆనర్సు)

పార్టు II

బ్రాంచి 5 ఇంగ్లీషు భాష, సాహిత్యం

ప్రథమ శ్రేణి 852 53 63.

ద్వితీయ శ్రేణి: 850 51 57 60 61 64 67 69

తృతీయ శ్రేణి: 854 55 58 62 65

ఈ క్రింది నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటించబడతాయి.

856 59 68 63.

బ్రాంచి '6' సంస్కృతభాష, సాహిత్యం

ప్రథమ శ్రేణి లేదు.

ద్వితీయ శ్రేణి: 870.

ఎం. ఏ. (ప్రీవియస్)

బ్రాంచి 5 ఇంగ్లీషు భాష, సాహిత్యం

472 474 475 476 478 479 480 481 482 483 484 485 486 487 488 490 492 493 495

470 నంబరు ఫలితం తరువాత ప్రకటించబడుతుంది.

ఎం. ఏ (పాతనిబంధనలు)

ఫైనల్ బ్రాంచి, ఇంగ్లీషు భాష సాహిత్యం

ప్రథమ శ్రేణి లేదు.

ద్వితీయ శ్రేణి లేదు.

తృతీయ శ్రేణి 700 మాత్రమే

బ్రాంచి 5 సంస్కృత భాష సాహిత్యం

ప్రథమ శ్రేణి లేదు

ద్వితీయ శ్రేణి 02 మాత్రమే

తృతీయ శ్రేణి లేదు.

బి. ఎస్ సి. (ఆనర్సు)

పార్టు II., బ్రాంచి IV. జువాలజీ (మెయిన్)

ప్రథమ శ్రేణి. 1021 1024 1025 1028 1029 1031 1033

ద్వితీయ శ్రేణి: 1022 1023.

ఈ క్రింది నంబర్ల ఫలితాలు తరువాత ప్రకటిస్తారు.

1026 27 30 32.

యం. యస్ సి (ప్రీవియస్)

బ్రాంచి 4 - జువాలజీ

1100 నుంచి 1103, 1108

1107 నంబరు ఫలితం తరువాత ప్రకటిస్తారు

ఇన్సైన్ పరీక్ష ఫలితాలు తరువాత ప్రకటిస్తారు.

ఫైనల్, బ్రాంచి, 1 ఫిజిక్సు

ప్రథమ శ్రేణి. 1155 1156 1157 1159 1160 1161 1162 1163 1165 1166 1167 1168 1169 1170 1171 1172 1173 1175 1174 1177 1178 1179 1180 1181

ద్వితీయ శ్రేణి: 1154 1164 1182

ఇన్సైన్ ఫలితాలు తరువాత ప్రకటిస్తారు

బ్రాంచి 4 జువాలజీ

ప్రథమ శ్రేణి: 1218 1219 1220 1221 1222 1223 1224 1225 1226 1227 1230 1231 1234 1235 1237 1240 1241 1242 1243 1244

ద్వితీయ శ్రేణి: 1228 1229 1231 1233 1239 1245 1246 1247

12 2 1232 ఫలితాలు తర్వాత ప్రకటిస్తారు.

ఇన్సైన్ ఫలితాలు తర్వాత ప్రకటిస్తారు.

లైబ్రేరియన్ షిప్ సర్టిఫికేట్ పరీక్ష

2 3 7 8 14 15 16 17 18

మద్యాని షేధాన్ని రద్దుచేయడమే ఉత్తమం

మద్యనిషేధ పరిశీలక బృందంముందు పూనా కాంగ్రెసునాయకుని సాక్ష్యం

పూనా జూన్, 15

"సమాజంలో మద్యపాన దుష్ఫలితాలను తగ్గించేటందుకు మద్యపాన నిషేధాన్ని తొలగించడమే ఉత్తమ మార్గమని," పూనా పట్టణ కాంగ్రెసు నాయకుడు శ్రీ ఉమేదరావ్ ఘాటే మద్యనిషేధ పరిశీలక బృందంవారితో అన్నారు.

నాయకులందరూ తమ మద్యనిషేధం కావాలని అనుకుంటున్నట్లున్నది. కాని చాలామంది ప్రజలు, జీవితంలో ఎన్నడూ మద్యాన్ని ముట్టనివారు కూడా మద్యనిషేధాన్ని వెంటనే రద్దుచేయాలని, నైతిక విలువలను అపహాస్యం చేయడం మానుకోవాలని అభిప్రాయపడుతున్నారని ఆయన అన్నారు.

మద్యనిషేధాన్ని వెంటనే ఎత్తివేయవలసిందిగా రాష్ట్రంలోని అనేక కాంగ్రెసు కమిటీలు తీర్మానం చేసినట్లు ఆయన వెల్లడించారు.

సైనిక దృష్ట్యా, మంచి నడవడికల దృష్ట్యా రాజకీయ కార్యకర్త లెవరూ త్రాగుడును ప్రోత్సహించరు కాని, ఇప్పుడు మనం కల్లు యిచ్చేసుకోని ప్రజలు త్రాగుడు మానుకున్నారని చెప్పగలమా? చట్టాన్ని గౌరవించడం పెరిగిందని అనగలమా? అని ఆయన అన్నారు.

ప్రభుత్వానికి రావలసిన 20 కోట్ల రూపాయలను ఈనాడు దొంగ వ్యాపారస్థులు సంపాదించుకుంటున్నారు అని ఆయన విమర్శించారు.

రాష్ట్రపతి చేస్తాట్లండు సుందర ప్రదేశాల దర్శనం

ఎడింబర్గ్, జూన్ 15

రాష్ట్రపతి రాధాకృష్ణన్ నేను స్కాట్లండులోని కొన్ని సుందర చారిత్రక ప్రదేశాలను కారులో ప్రయాణం చేస్తూ చూశారు. వారాంతపు సెలవు రోజున ఆయన ఈ యాత్ర చేశారు.

ఈ విలాసయాత్ర 8 గంటల 30 నిముషాలు పట్టింది. దక్షిణ క్వీన్స్ ఫెర్రీలోని కాజిల్ ఆఫ్ చాంబర్స్ లో అతిథుల పుస్తకంలో సంతకం చేసిన తరువాత ఈ యాత్ర జరిగింది. గ్రాంగ్ మౌత్ హౌస్ మాసెల్స్ కర్మాగారాన్ని పద్ధ నిలో యాలను చూసిన తరువాత అయన గ్లనియా? గల్ హాం చేయగాని భోజనం చేసి, కొంత సేపు విశ్రాంతి తీసుకున్నారు.

ఆ తర్వాత రాష్ట్రపతి తుమ్మెల్ నదీలోయ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టును చూశారు.

పెర్త్ షైర్ కౌంటీలో రాష్ట్రపతి బ్రిటిష్ విదేశాంగ మంత్రి అయిన లార్డ్ హోమ్ ను కలుసుకొని తేనీయ విందులో పాల్గొన్నారు. ఆదివారం రోజు రాష్ట్రపతి ధ్యానకార్యక్రమంలో గడుపుతారు.

దక్షిణ క్వీన్స్ ఫెర్రీలో రాష్ట్రపతి ఆ తేదీ వరకు నుండి బాలకాకుల స్వాగతం చేస్తారు. రాష్ట్రపతి బ్రిటన్ వచ్చి ఇది వారమయ్యింది.

కాశ్మీరు పహారా ఇంట్లో పేలుడు

జమ్మూ, జూన్ 15

కాశ్మీరు ప్రధాని గులాం బక్షి నివాస భవనంలో నేడు ప్రేలుడు సంభవించింది.

"నగరంలో భీతిని సృష్టించడానికి చేసిన విధ్వంసక చర్య"అని పోలీసులు వ్యాఖ్యానించారు.

కాశ్మీరు ప్రధాన మంత్రి ఇప్పుడు శ్రీనగర్ లో వున్నారు

ఆయన నివాస భవనం పక్కనంటి ఒక వైపు కొత్తగదిని నిర్మించారు. ఆగదిలో ఈ ప్రేలుడు సంభవించింది.

ఈ సందర్భంలో పోలీసు అధికారులు ప్రేలుడు పదార్థాల నిపుణులతో దర్యాప్తు చేస్తున్నారు

ప్రేలుడు సంభవించిన గదికి నష్టం వాటిల్లింది.

పోలీసులు కొంతమందిని నిర్బంధంలోకి తీసుకున్నారు.

ఇటీవల తూర్పు పాకిస్తాన్ లో తుఫానువల్ల బాధపడిన వారికి సానుభూతి తెలుపుతూ భారత రాష్ట్రపతి పంపిన సందేశానికి పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ అభినందన సందేశం పంపారు.

పిఠాపురం రిక్షా పనివారి హర్తాళ్

పిఠాపురం, జూన్ 14

రోజురోజుకు పెరిగే సరుకుల ధరలకు, ప్రత్యక్ష, పరోక్ష పన్నులకు నిరసన తెలుపుతూ, ఒక పైపు రహదారి నెపంతో చేసిన వేరూలు తగిలించుకున్నందులకు నిరసనగా పిఠాపురం రిక్షా డ్రైవర్లు యూనియన్ వారు హర్తాళ్ చేశారు. పట్టణ శ్రీ యం. భావనాచారి గారు అధ్యక్షత వహించారు.

దినమూలపల్లి వద్దనున్న కొయ్యరికాల్వ పైనున్న వంతెనను, అప్పటి రోడ్డును విశాలపరచి, బాగుచేయించాలని ఒకవైపు రహదారిని రిక్షాలకు మార్గం వర్తింపచేయవద్దని అధికారులను కోరుతూ తీర్మానించారు.

పెండ్లి కానుక

రాజమండ్రి జూన్ 14

తన తమ్ముడు శ్రీ యిబ్బపల్లి సూర్యారావు పెండ్లి సందర్భంలో శ్రీ యిబ్బపల్లి రామారావు రాజమండ్రి పట్టణ కమ్యూనిస్టు పార్టీకి రు 5లు పెండ్లి కానుక నిచ్చారు.

విధాన అధ్యక్షుడు అబ్దుల్లాఖాన్, ఉజ్బెకిస్తాన్ రాజధానికి జూన్ 12 వ తేదీన చేరుకున్నారు.

డాక్టర్‌గానుండండి

ఇంటివద్ద పోస్టుద్వారా హోమియో చదివి గవర్నమెంటు రిజిష్టర్డు కాలేజీ డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము. వివరములకు

INDIAN HOMOEOPATHIC COLLEGE
(VA) JULLUNDUR CITY

Addendum to Prospectus of the Andhra University Colleges Waltair, for the year 1963-64

Admission to M.Sc. (Tech) Geophysics.

Three years for B Sc. (Special) or B. Sc (Pass) graduates, I or II class, with any one of the following combinations.

i. Physics and Mathematics.
ii. Geology and Mathematics.

Admission to M A. (Final) in English, Telugu, Sanskrit, History, Politics, Economics and Mathematics

One year for 4-year B. A. (Hons) graduates of the Andhra University Colleges.

S. Venkataraman,
PRINCIPAL,
Andhra University Colleges
WALTAIR

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ వర్క్సుశాఖ

టెండరు నోటీసు

పని పేరు, మచిలీపట్నం, కలకత్తా రహదారి 8వ మైలు విజయవాడ జాతీయ రహదారి పథకములో కృష్ణా బారేజీకి ఉత్తరపు వైపున ఎప్రోచ్ రోడ్డును నిర్మించుట.

పై నుదహరించిన పనికి సీలువేసిన టెండర్లు యస్. యస్. కంట్రాక్టు ఫారములో శ్రీ విజయవాడ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు వారి విజయవాడలోనున్న వారి ఆఫీసులో తా. 10—7—63 సాయంత్రం గం. 4.00ల వరకు తీసుకొనబడును.

ప్రాథమిక ధరావతు రు. 4800

అనవత్రు ధరావతు రు. 4 00

టెండరు ఫారము ఖరీదు రు. 15.00

టెండరు ఫారముల కొరకు దరఖాస్తు 3-7-63 లోపల చేయవలెను. దరఖాస్తులు పర్యవేక్షక ఇంజనీరు, సూపరింటెండింగ్ ఇంజనీరు విజయవాడ సర్కిల్ వారి అడ్రసుకు పంపవలెను.

యస్ సుబ్బారావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
విజయవాడ సర్కిల్.

రేడియో

మంగళవారం, జూన్ 18

శక 18 85, జ్యేష్ఠ 28

విజయవాడ

657.1 మీ (840 కిలో సై.)

ఉదయం: 6-30 సుప్రభాతం, 6.35 ప్రసార విశేషాలు; 6-45 భక్తిరంజని: బొమ్మరాజు సీతారామదాసు కృతులు; 7-55 రూపాయలకాబట్టి? 7-00 తె. వా; 7-15 నేటి విశేషం, 7-20 చతురంగం; 7-30 దేశభక్తి. 8.00 ఆం. వా; 8.15 దేశభక్తి గేయాలు, 8.30 మధుర మురళీ మ్యూజిక్ ; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు, 1.00 వనితావాణి; 1.30 భారత దేశం - చైనా దురాక్రమణ (రూపకం); 1.40 హిం. వా; 1-50 తె. వా, 2.00 సమాప్తి.

సాయంత్రం 6-00 గానిక ప్రకటనలు, 6-05 ప్రాం. వా; 6-20 గ్రామస్థుల కేని హో గోష్ఠి, 7.00 తె. వా, 7.15 గానమ్మంజరి, 7-30 సాహిత్య నందిని, 7-45 రేడియో వార్తావాహిని; 8.00 పాంచజన్యం (రూపకం); 8.30 కల్పలత-శ్రోతలుకోరిన పాటలు, 8.55 ప్రస్తుతాంశం; 9-00 ఆం. వా, 9-15 ఇండియా అండ్ ది వరల్డ్, 9.30 మాక్ లైన్ కార్యక్రమం, 10-30 ఆం. వా, 10 35 జనగణమన, సమాప్తి.

హైదరాబాద్ - ఎ

405.4 మీ 740 కిలో సై.)

ఉదయం 6-30 సుప్రభాత్, కార్యక్రమవివరణ; 6-45 భక్తిరంజని; 6-55 నామ శ్లోకావళి; 7.00 తె. వా, 7-15 ప్రస్తుతాంశం; 7-20 హార్మోనియం పాటలు 7-30 భక్తి సంగీత్, 7-45 రాగమాలిక, 8-00 ఆం. వా; 8.15 దేశభక్తి గేయాలు, 9.00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు, 1.00 వనితావాణి; 1.30 నాద్యగోష్ఠి, 1.40 హిం. వా; 1-50 తె. వా, 2.00 కాంతా సుబ్రహ్మణ్యం, 2.10 ఆం. వా; 2. 0 హైదరాబాద్ ఏ. వనె, 2 30 సమాప్తి.

సాయంత్రం 6-00 గానిక ప్రకటనలు, కార్యక్రమవివరణ, 6.05 ప్రాం. వా; 6-20 సుగంధపు, 6.30 నగర వాణి; 7.00 తె. వా, 7-10 కన్నడ శ్రోతలకు; 7.30 సాహిత్యనందిని. 7-45 రేడియో వార్తావాహిని, 8-00 శ్రోతలు కోరిన పాటలు; 8.30 కాంతా సుబ్రహ్మణ్యం, 8.55 ప్రస్తుతాంశం; 9-00 ఆం. వా, 9-15 ఉ. వా; 9.30 కావాలి; 10-30 ఆం. వా; 10.35 జనగణమన, సమాప్తి.

హైదరాబాద్ - బి

89.42 మీ 3355 కిలో సై)

ఉదయం. 6-30 సుప్రభాత్, 7-45 సమాప్తి.

49.02 మీ 6120 కిలో సై.

9-00 హై. ఎం. వర్శిటీ 9.00 సమాప్తి.

42.02 మీ 7140 కిలో సై);

మధ్యాహ్నం 12-30 హైదరాబాద్ ఎ వనె, 2.00 కాంతా సుబ్రహ్మణ్యం, 2-30 సమాప్తి.

60.12 మీ 4990 కిలో సై)

సాయంత్రం: 6-00 హై. ఎ. వనె, 6-20 గ్రామస్థుల కేని హో గోష్ఠి, 7-00 తె. వా; 7-15 గ్రామస్థులకు, 7-30 సాహిత్యనందిని; 7-45 రేడియో వార్తావాహిని, 9-15 ఇండియా అండ్ ది వరల్డ్; 9-30 మాక్ లైన్ కార్యక్రమం, 10-35 జనగణమన, సమాప్తి

మద్రాస్ - బి

211.8 మీ 1420 కిలో సై.)

60.98 మీ 4920 కిలో సై.)

ఉదయం: 6-40 మంగళగానం, 7.00 తె. వా; 7-15 సంగీతమంజరి, 7-30 వార్తలు, 8-00 ఆం. వా; 8-10 సమాప్తి.

మధ్యాహ్నం: 12 00 కార్మికులకు, 12-30 సమాప్తి

1-00 కదంబం; 1-15 నాద్యగోష్ఠి: 1-30 ఆం. వా, 1-40 గిరిమంజరి, 1-50 తె. వా, 2-00 సమాప్తి.

సాయంత్రం 5-30 పాశ్చాత్య సంగీతం, 6-00 ఆంగ్లములో వార్తలు, 6 05 ప్రాంతీయ వార్తలు, 6.20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, (ఆంగ్లం), 6-30 కార్యక్రమ వివరణ; 6-35 చిన్నపిల్లల బాలల వినోదం, 7-00 తె. వా, 7-10 గోటువాద్యం: 7-30 పద్మరచన (తమిళం): 7-45 క్లాసిక్, డ్రామా, 8-55 ప్రస్తుతాంశం, 9.00 ఆం. వా, 9-15 ఇండియా అండ్ ది వరల్డ్, 9-30 డాక్టర్ వి గోపాలాచార్యులు ఆంగ్ల ప్రసంగం, 9-45 సంగీతామృతం, 10-35 జనగణమన, సమాప్తి

సంపాదకవర్గం: కొండగుడ్ల రాఘవేశ్వరరావు (అధ్యక్షులు) ఏటుకూరు బలరామమూర్తి తుమ్మల వెంకటరామయ్య, విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్: కొండగడ్డ రాఘవేశ్వరరావు, స్వతంత్ర ముద్రింపబడి, విజయవాడ 4.